TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు


– ఎడిటర్ డెస్క్ – 94906 17666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 164 మంగళవారం, మే 19, 2026, పేజీలు - 08 వెల : 4/-

## కేరళ కొత్త ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్

# ప్రమాణస్వీకారం


**కేరళ :** కేరళ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 20 మంది మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ విజయంతో కేరళలో దాదాపు పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కూటమి మళ్లీ అధికారంలోకి వచ్చింది. తిరువనంతపురంలో జరిగిన ఈ ఘనమైన కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వంటి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. తాజాగా కేరళ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ వేడుకకు రావడం విశేషం.కొత్త ప్రభుత్వంలో మంత్రిపదవుల కేటాయింపులు కూడా దాదాపు ఖరారయ్యాయి. ముఖ్యమంత్రి సతీశన్ తన వద్దే ఆర్థిక, ఓడరేవుల వంటి కీలక శాఖలను ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే మరో సీనియర్ నేత రమేష్ చెన్నితాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన హోం శాఖతో పాటు విజిలెన్స్ బాధ్యతలను అప్పగించనున్నారు. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూ శాఖను కేటాయించాలని కూటమి నాయకులు నిర్ణయించారు.వీడీ సతీశన్ రాజకీయ ప్రస్థానం విద్యార్థి దశ నుంచే మొదలైంది. 1964లో కొచ్చి సమీపంలోని నెట్టూర్‌లో జన్మించిన ఆయన.. వృత్తిరీత్యా న్యాయవాది. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన సతీశన్, ఆ తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించారు. నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. 2001లో పరావుర్ అసెంబ్లీ నియో జకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుండి ఇప్పటివరకు వరుసగా ఆరుసార్లు అదే స్థానం నుంచి విజయం సాధించి రికార్డు సృష్టించారు.ముఖ్యంగా 2021లో కేరళ అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా ఆయన బాధ్యతలు చేపట్టడం ఆయన రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పింది. గత పినరయి విజయన్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదాలు, శాంతిభద్రతల వైఫల్యాలపై అసెంబ్లీలో సతీశన్ గట్టిగా పోరాడారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తెచ్చారు. ఆయన చేసిన ఈ పోరాటాలే కాంగ్రెస్ కూట మిని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కారణమ య్యాయి. అందుకే ముఖ్యమంత్రిని ఎన్నుకునే సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, అధిష్టానం అందరూ సతీశన్ వైపే మొగ్గు చూపారు.




## కేబీఆర్ పార్క్‌లో చెట్ల నరికివేతపై

# సుప్రీంకోర్టు స్టే

**హైదరాబాద్ :** నగర నడిబొడ్డున ఉన్న ప్రముఖ కాసు బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్ పరిరక్షణ విషయంలో సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. పార్క్ చుట్టుపక్కల ఉన్న ఈకో-సెన్సిటివ్ జోన్ (పర్యావరణ సున్నిత ప్రాంతం)లో చెట్లను నరకడంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అక్కడ ఒక్క చెట్టును కూడా తొలగించకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసింది.నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. అయితే, ఈ ప్రాజెక్టుల కోసం పార్క్ చుట్టుపక్కల దాదాపు 1,300 పెద్ద చెట్లను నరికేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై పర్యావరణ ప్రేమికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం అక్కడ పగలు, రాత్రి తేడా లేకుండా రోజుకు 50 చెట్ల వరకు నరికేస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది వివేక్ రెడ్డి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు వేసవి సెలవుల్లో ఉన్న సమయాన్ని చూసుకుని





ప్రభుత్వం వేగంగా చెట్లను తొలగిస్తోందని ఆయన వాదించారు.ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రభుత్వ తీరుపై కీలక ప్రశ్నలు వేసింది. "చెట్లను నరకకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం సాధ్యం కాదా?" అని ప్రశ్నించింది. గతంలో ఈ పార్క్ చుట్టూ 25 మీటర్లుగా ఉన్న ఈకో-సెన్సిటివ్ జోన్‌ను, ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను పట్టించుకోకుండా కేవలం 3 మీటర్లకు తగ్గించడాన్ని కూడా పిటిషనర్ కోర్టుకు వివరించారు.రెండు వైపుల వాదనలు విన్న సుప్రీంకోర్టు.. హైదరాబాద్‌లోనే అతిపెద్ద గ్రీన్ జోన్‌గా ఉన్న కేబీఆర్ పార్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని భావించింది. అందుకే తదుపరి విచారణ జరిగే వరకు ఆ 25 నుంచి 35 మీటర్ల పరిధిలో ఎలాంటి చెట్ల నరికివేత పనులు జరగడానికి వీల్లేదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణ ఈ-గవర్నెన్స్‌కు

# ప్రశంసలు

**హైదరాబాద్, మే 18 :** తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానానికి కేంద్రప్రభుత్వం ప్రశంసలు తెలిపింది. ఈ సం దర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఈ విష యంపై మాట్లాడారు. రాష్ట్రంలో అమలవుతున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ వంటి కీలక శాఖల్లో ఆన్‌లైన్ సేవలను సమర్థవంతంగా అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధా నం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అధికారులు అభిప్రాయపడ్డారు. వీడియో కాన్ఫరె ఓన్స్ ద్వారా ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేంద్ర కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ (సోమవారం) సమావేశం అయ్యారు.ప్రభుత్వ సేవలను ప్రజలకు వేగంగా అందించేందుకు ప్రత్యేక డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు సీఎస్ రామకృష్ణారావు వెల్లడించారు. ఈ డ్యాష్‌బోర్డుల ద్వారా పౌరసేవల్లో పారదర్శకత పెరిగిందని, ఫిర్యాదుల పరిష్కారం కూడా వేగవంతమైందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించడంలో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పుకొచ్చారు. ఇకపై ప్రజలపై అదనపు ఆర్థిక భారం లేకుండా ఈ-గవర్నెన్స్ వ్యవస్థలో మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేసి ప్రతి పౌరుడికి డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని సీఎస్ రామకృష్ణారావు తెలిపారు.డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేసే దిశగా చర్యలు: టీవీ సోమనాథన్ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించేందుకు 'సింపుల్ ఈ-గవర్నెన్స్' విధానాన్ని బలోపేతం చేయాలని కేంద్ర కేబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ ఆయా రాష్ట్రాలకు సూచించారు. డిజిటల్ సేవలను ప్రజలకు చేరువ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



## గడువులోగా ఇరిగేషన్ ప్రాజెక్టులు

# పూర్తి కావాల్సిందే

**అమరావతి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పోలవరంతో పాటు ఇతర కీలక ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రాజెక్టుల పనుల్లో వేగం పెంచి, రైతులకు త్వరగా నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు.నీటి నిర్వహణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఇందులో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సాగునీటి సంఘాలను తిరిగి బలోపేతం చేయాలని, నీటిని పొదుపుగా వాడుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే నీటి యాజమాన్య పద్ధతులను విజయవంతంగా అమలు చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు భూగర్భ జలాల సంరక్షణపై కూడా సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. భూగర్భ జలాలను సమర్థవంతంగా వాడుకునేందుకు వీలుగా ఓ, మధ్యకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం, చెరువులను నింపడం వంటి చర్యల ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచాలని, భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆయన దిశానిర్దేశం చేశారు.



## ఎంగేజ్‌మెంట్‌కు వెళ్తుండగా

# ప్రమాదం

**- 12 మంది మృతి- 20 మందికిపైగా గాయాలు**

**మహారాష్ట్ర:** మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ ట్రక్కు, కంటైనర్ ఢీకొని 12 మంది దుర్మరణం చెందారు. 20 మందికిపైగా గాయపడ్డారు. ముంబయి-అహ్మదాబాద్ జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యేం దుకు బంధు వులు, అతిథులతో ఓ ట్రక్కు ప్రయాణిస్తుండగా వేగంగా వచ్చిన కంటైనర్ దాన్ని ఢీకొట్టింది. ప్రమాదం ధాటికి పలువురు ప్రయాణికులు వాహనాల మధ్య చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీశారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. శుభకార్యానికి వెళ్తుండగా ఊహించని విధంగా జరిగిన ఈ ప్రమాదంతో బాధిత కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకొన్నాయి.

# అమ్మబాబోయ్ ఎండలు

## ఇకపైనే అసలు సిసలైన వేసవి!

**హైదరాబాద్ :** ఈ నెల 26నే కేరళ తీరాన్ని నైరుతి రుతు పవనాలు తాకుతాయన్న వార్తలతో.. ఎండల నుంచి ఉపశమనం లభిస్తు ందని ఆశపడ్డ తెలుగు ప్రజలకు వాతావరణ శాఖ షాకింగ్ న్యూస్ చెప్పింది. అసలైన ఎండాకాలం ఇప్పుడే మొదలుకాబోతోందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాబోయే రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ఎండ తీవ్రతతో పాటు వడగాలులు, ఉక్కపోత జనాలను ఉక్కిరిబిక్కిరి చేస్తాయని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఉదయం ఎండ కాసి, సాయంత్రానికి వర్షాలు పడిన వాతావరణం మారిపోయి, ఇకపై పూర్తిగా భానుడు ప్రతాపం చూపించనున్నాడు.తెలంగాణలో రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 నుండి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉండనుంది. ఆదిలాబాద్, కొమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ ఆయా జిల్లాలకు 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. ప్రజలంతా ఎండల పట్ల తీవ్ర అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



## జూబ్లీహిల్స్ బాలిక రేప్ కేసులో కేసీఆర్, కేటీఆర్

# రాజీనామా చేశారా

**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనం సృష్టించిన బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. తక్షణమే రాజీనామా చేయాలని.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. అదే సమయంలో కేంద్ర మంత్రివర్గం నుంచి బండి సంజయ్‌ని బర్తరఫ్ చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. అదే సమయంలో బీజేపీపైనా బీఆర్ఎస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఇవన్ని విమర్శలకు తాజాగా బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు.. కౌంటర్ ఇచ్చారు. బండి భగీరథ్ కేసులో బండి సంజయ్ తప్పేమీ లేదని స్పష్టం చేశారు.కేంద్రమంత్రి బండి సంజయ్, బీజేపీపై తీవ్ర అసత్య ప్రచారం జరుగుతోందని రాంచందర్‌రావు మండిపడ్డారు. ఒక వ్యక్తిని, అతడి కుటుంబాన్ని టార్గెట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పిం చారు. బీజేపీపై, బండి సంజయ్.. బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని విరుచుకు పడ్డారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి.. రాష్ట్రం మొత్తం పోస్టర్లు వేయించారని ఆరోపించారు. బండి సంజయ్ ఎలాంటి తప్పు చేయలేదని.. ఆయనపై పార్టీ ఎలాంటి చర్యలు తీసుకోదని తేల్చి చెప్పారు. ఇక బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఏదైనా తప్పు చేస్తే.. న్యాయపరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బండి సంజయ్‌పై కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు.ఇక గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మహిళలపై నేరాల శాతం 67 శాతం పెరిగిందని గుర్తు చేసిన రాంచందర్ రావు.. జూబ్లీహిల్స్ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన కేసులో కేసీఆర్ గానీ, కేటీఆర్ గానీ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్తే.. రాజీనామా చేశారా అని నిలదీశారు.



## సైనిక ఘర్షణలతో యుద్ధాలకు

# పరిష్కారం లభించదు



**న్యూ ఢిల్లీ :** సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదని, శాంతి ఏర్పడబోదని ప్రధాని మోదీ అన్నారు. చర్చల ద్వారానే శాంతిస్థాపన సాధ్యమవుతుందని సూచించారు. రష్యా--ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలని ప్రధాని సూచించారు. నార్వే పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. ఆ దేశ ప్రధాని జోనాస్ గర్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.అ సందర్భంగా మోదీ తాజా అంతర్జాతీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలని సూచించారు. "ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితిలో ఉంది. పశ్చిమాసియా అయినా, ఉక్రెయిన్ అయినా.. ప్రపంచం అంతా సంఘర్షణ ఎదుర్కొంటున్నాయి. ఇలాంటి సమయంలో ఇండియా, యూరప్.. సత్సంబంధాల్లో కీలక దశకు చేరుకున్నాయి" అని మోదీ అన్నారు. తీవ్రవాదంపై పోరులో ఇండియాకు మద్దతుగా నిలిచినందుకు నార్వేకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. ఇండియా--యూరప్ మధ్య గతంలో కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై మోదీ మాట్లాడారు. ఈ నిర్ణయం చారిత్రాత్మకమైందన్నారు. రెండు దేశాల మధ్య ప్రగతికి, ఆర్థిక వృద్ధికి ఇది ఉపయోగపడుతుందని మోదీ వ్యాఖ్యానించారు.

# మెట్రో ప్రయాణికులకు తీపి కబురు.. తీరనున్న కష్టాలు, హాయిగా కూర్చొని జర్నీ చేయట్నచ్చు..



**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రోలో రద్దీ కష్టాలను తీర్చేందుకు తెలంగాణ ప్రభుత్వం 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేయనుంది. ఇందు కోసం బెంగళూరుకు చెందిన బీఈఎంఎల్ సంస్థతో ఈ వారంలోనే మెట్రో అధికారులు ఒప్పందం చేసుకోనున్నారు. ఆర్డర్ ఇచ్చిన 15 నెలల్లో ఇవి సరఫరా కానున్నాయి. మెట్రో ప్రాజెక్ట్ ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో కొనుగోలు ప్రక్రియ వేగవంతమైంది. గతంలో కోచ్‌లను అందించిన దక్షిణ కొరియా హ్యుందాయ్ రొటెమ్ సంస్థ, తన డ్రైవర్‌లెస్ సాంకేతికతను బీఈఎంఎల్‌కు బదిలీ చేసేందుకు అంగీకరించింది. హైదరా బాద్ మెట్రో ట్రైనల్లో వివరీతమైన రద్దీ ఉం టుంది. నగరం ఓ మూల నుంచి మరో మూ లకు చేరుకోవటానికి ప్రజలు ఎక్కువగా మెట్రోను ఆశ్రయిస్తుంటారు. ప్రతి నిత్యం దాదాపు 5 లక్షల మంది ప్రయాణాలు సాగిస్తుంటారు. అయితే కోచ్‌లు తక్కువగా ఉండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రైన్లలో నిలబ డేందుకు కూడా స్థలం ఉండదు. చాలా మంది తోసుకుంటా మెట్రో ట్రైన్లలో ఎక్కి ప్రయాణాలు చేస్తుంటారు. త్వరలోనే ఈ కష్టాలు తీరిపో నున్నాయి. ప్రయాణికులకు తిప్పలు తప్పించేలా మెట్రో రైళ్లలోకి కొత్త కోచ్‌లు రాబో తున్నాయి. అదనంగా సుమారు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం బెంగళూరుకు చెందిన ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్‌తో మెట్రో అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ వారంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, బీఈఎంఎల్ మధ్య అధికారికంగా ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయి. ఆర్డర్ ఇచ్చిన రోజు నుంచి కేవలం 15 నెలల వ్యవధిలోనే ఈ కోచ్‌లను సరఫరా చేయగలమని తయారీ సంస్థ ఇప్పటికే ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలోని మూడు కారిడార్లలో మొత్తం 56 మెట్రో రైళ్లు సర్వీసులు అంది స్తున్నాయి. వీటిలో ఒక్కో రైలుకు 3 కోచ్‌లు మాత్రమే ఉన్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ఆఫీస్ వేళల్లో నాగోల్ – రాయ దుర్గం, ఎల్బీనగర్ – మియాపూర్, మార్గాల్లో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉంటోంది. ఈ సమయంలో ఇప్పుడున్న 3 కోచ్‌ల రైళ్లు ఏమాత్రం చాలడం లేదు. గతంలో రద్దీని తట్టుకునేందుకు నాగ్‌పూర్ మెట్రో నుంచి కొన్ని కోచ్‌లను లీజుకు తీసుకునేందుకు ప్రయత్నాలు జరిగినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడలేదు. ఈ ఏడాది ఆరంభంలోనే కొత్త కోచ్‌ల కొనుగోలుకు ఆర్డర్ ఇవ్వాలని ప్రభుత్వం భావించినా.. కొన్ని అంతర్గత కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో ఈ కొత్త కోచ్‌ల కొనుగోలుకు ఉన్న ప్రధాన అడ్డంకులన్నీ తొలగిపోయాయి. దీంతో బెంగళూరులోని బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చే ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. గతంలో అంటే 2015వ సంవత్సరంలో సుమారు రూ.1800 కోట్లు వెచ్చించి దక్షిణ కొరియాకు చెందిన ప్రసిద్ధ హ్యుందాయ్ రొటెమ్ సంస్థ నుంచి మెట్రో రైలు కోచ్‌లను కొనుగోలు చేశారు. ఒక్కో మెట్రో రైలులో గరిష్ఠంగా ఏకకాలంలో 965 మంది ప్రయాణించేలా దేశంలోనే మొదటిసారిగా ప్రవేశపెట్టిన డ్రైవర్‌లెస్ సాంకేతికతకు అనుగుణంగా వీటిని డిజైన్ చేశారు. ప్రస్తుతం కొత్త కోచ్‌ల తయారీ కోసం దక్షిణ కొరియా సంస్థ తమ అధునాతన సాంకేతికతను మన దేశానికి చెందిన బీఈఎంఎల్‌కు బదిలీ చేసేం దుకు అంగీకరించిందని మెట్రో ఉన్నతా ధికా రులు వెల్లడించారు. ఇప్పటికే దేశంలోని పలు ప్రముఖ నగరాల మెట్రో ప్రాజెక్టులకు బీఈ ఎం ఎల్ సంస్థ దిగ్విజయంగా కోచ్‌లను రూ పొం దించి సరఫరా చేస్తోంది. ఈ అధునాతన 60 కొత్త కోచ్‌లు అందుబాటులోకి వస్తే, రద్దీ మా ర్గాల్లో రైళ్ల ఫ్రీక్వెన్సీ సుఖవంతం కానుంది.

# ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి




**నాగర్ కర్నూల్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. అధికారంలోకి రాకముందు ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తుంటే అక్రమ అరెస్టులు పాల్పడు తున్నారని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ఆరోపించారు. ఎమ్మెల్యే లేకపోవడంతో ఆఫీసు కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు సం వత్సరాలు కావస్తున్న ఒక రూపాయి కూడా వేతనం పెంచలేదని మండిపడ్డారు. ప్రతి నెల రావాల్సిన పారితోషకాలు రెండు మూడు నెలలైనా రావటం లేదన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు పారితోషకాలు అకౌంట్లో వేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మూడు నుంచి నాలుగు నెలలు అవుతున్న పారితోషకాలు పెండింగ్లో ఉంటు న్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి పొదిల రామయ్య , ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, కృష్ణవేణి, సువర్ణ, కార్యకర్తలు చంద్రకళ, శిరీష, వరలక్ష్మి, విజయనీల అమీనా, లక్ష్మీ, భాగ్యమ్మ, వెంకటమ్మ, మంజుల, గౌరమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్తగా 2 లక్షల పెన్షన్లు.. ముహూర్తం ఫిక్స్.. మంత్రి వివేక్ కీలక ప్రకటన




**హైదరాబాద్ :** తెలంగాణలో జూన్ 2 నుంచి 2 లక్షల కొత్త పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు. బీఆర్ఎస్ హయాంలో కొత్త పెన్షన్లు ఇవ్వలేదని విమర్శి ంచిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హుల ందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. నిరుద్యోగుల కోసం మిర్యాలగూడ, నకిరేకల్‌లో అడ్వా న్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయ ండంతో పాటు జర్మనీలో 5 లక్షల ఉద్యోగాల సాధన కోసం టామ్‌కామ్ ద్వారా రూ.90 కోట్లతో జర్మన్ భాషా శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. తెలంగాణలో కొత్త పెన్షన్ల కోసం ఎదురు చూస్తున్న వారికి తీపి కబురు. జూన్ 2 నుంచి అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కొత్త పింఛన్ల మంజూరుకు పూర్తి స్థాయిలో ఆమోదముద్ర వేసిందని ఆయన వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వకుండా ప్రజలను వంచిం చిందని ఆయన తీవ్రంగా మండ పడ్డారు. మిర్యా లగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పలు కీలక విషయాలను వెల్లడి ంచారు. తెలంగాణ యువ తకు అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. నిరుద్యోగులకు ఆధునిక టెక్నాలజీలో అంతర్జాతీయ ప్రమా ణాలతో కూడిన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు మిర్యా లగూడ, నకిరేకల్ నియోజకవర్గాల్లో త్వరలోనే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల పనులను ప్రారంభిం చనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, టామ్‌కామ్ సంస్థ ద్వారా యువతకు విదేశీ భాషలు నేర్పించి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జర్మనీలో సుమారు 5 లక్షల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని మన యువతకు జర్మన్ భాష నేర్పించేందుకు ప్రత్యేకంగా ఫ్యాకల్టీని నియమి ంస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.90 కోట్లు కేటాయించారని మంత్రి వివరించారు. రాష్ట్రంలో అర్హులైన పేద కుటుం బాలన్నింటికీ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో వడ్ల కొనుగోళ్లు అత్యంత పారదర్శకంగా జరుగుతున్నాయని గతంలో లాగా కాకుండా సకాలంలో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు నేరుగా జమ అవుతున్నాయని స్పష్టం చేశారు. పరిశ్రమలలో కార్మికుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఫ్యాక్టరీలలో రక్షణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

# విదేశాల్లో ఉద్యోగాలంటూ మోసం.. ఒక్కొక్కరి వద్ద లక్షల్లో వసూలు




**హైదరాబాద్, మే 18:** మియాపూర్‌లో ఉద్యోగాల పేరుతో మరో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. విదేశాల్లో ఉద్యోగాలంటూ నమ్మించి నిరుద్యోగుల నుంచి ఎక్కువ మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డారు కేటుగాళ్లు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట్‌లో అర్చన ప్రియ, సోమశేఖర్, రాజేంద్రప్రసాద్ కలిసి సీడీ దశరథ్ కన్సల్టెన్సీని నడిపారు. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి ఒక్కొక్కరి వద్ద నుంచి సుమారు రూ.6 లక్షల వరకు వసూలు చేసి బోర్డు తిప్పేశారు. ప్రస్తుతం.. ఆ కన్సల్టెన్సీ నిర్వాహకులు పరారీలో ఉన్నారు. కన్సల్టెన్సీ మోసంతో 90 మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారు. కన్సల్టెన్సీ నిర్వాహకులు ఈజిప్ట్, ఇజ్రాయెల్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరు ద్యోగులను ఈజిప్ట్ వరకు తీసుకెళ్లారు. తీరా అక్కడకు వెళ్లాక ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో నిరుద్యోగులు సొంత ఖర్చులతో వెనుతిరిగారు. హఫీజ్‌పేట్‌లోని నిరుద్యోగులు గుర్తించారు.

# పట్టు చీరల దొంగల కలకలం.. పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు



**జోగులాంబ గద్వాల :** గద్వాలపట్టణం కిష్టారెడ్డి బంగ్లా వద్ద పట్టు చీరల దొంగల కలకలం రేపింది. ఎప్పుడూ ప్రజలతో రద్దీగా ఉండే కిష్టారెడ్డి బంగ్లా ప్రాంతంలోని ఓ పట్టు చీరల దుకాణంలోకి సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు వెళ్లి కస్టమర్ల మాదిరిగా నటించారు. సిబ్బంది కళ్లుగప్పి విలువైన పట్టు చీరలను అపహరించిన అనంతరం, వారు ముందుగానే సిద్ధం చేసుకున్న ఒక ఆటోలో అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు. గమనించిన స్థానిక వ్యాపారులు, ప్రజలు వెంటనే అప్రమత్తమై సదరు ఆటోను వెంబడి ంచారు. కొంతదూరం వెళ్లిన తర్వాత ఆటోను అడ్డగించిన స్థానికులు అందులో ఉన్న ఆటో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఆటో డ్రైవర్‌తో పాటు ఇద్దరు మహిళలను పట్టణ ఎస్సై-2 జహంగీర్ వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ సన్నవడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్.. భారీగా కొంటున్న ఏపీ, కర్ణాటక, తమిళనాడు వ్యాపారులు



**హైదరాబాద్ :** తెలంగాణ రైతులు పండిస్తున్న సన్నవడ్లకు ఇతర రాష్ట్రాల్లో భారీగా డిమాండ్ ఉంటోంది. ఈ నేపథ్యంలోనే పొరుగు రాష్ట్రాల వ్యాపా రులు.. తమకు సరిహద్దులో ఉన్న తెలంగాణ జిల్లాలకు వచ్చి పెద్ద మొత్తంలో సన్న వడ్లను కొనుగోలు చేస్తున్నారు. కర్ణాటకలోని కొన్ని జిల్లాల్లో క్రాప్ హాలిడే ప్రకటి ంచడంతో.. ఇప్పుడు మన వడ్లను కొంటున్నారు. మరో వైపు.. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల ను ంచి కూడా వ్యాపారులు.. తెలంగాణ జిల్లాలకు వచ్చి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దేశంలో అత్యధికంగా వరిని పండించే రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న తెలం గాణలో.. గత కొన్నేళ్లుగా ప్రతీ సీజన్‌లోనూ రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అవుతోంది. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. సన్న వడ్లను పండించాలని రైతులను ప్రోత్స హి స్తోంది. ఇందులో భాగంగానే సన్నాలను సాగు చేస్తే.. క్వింటాల్‌కు మద్దతు ధరపైన అదనంగా మరో రూ.500 చెల్లిస్తామని చెబుతోంది. అదే సమయంలో రేషన్ బియ్యాన్ని, సంక్షేమ హాస్టల్‌లలో విద్యార్థులకు సన్న బియ్యాన్నే అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో సన్నాల సాగు విపరీతంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే తాజాగా ఇతర రాష్ట్రాల వ్యాపారులు.. తెలంగాణలోకి వచ్చి సన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తుండటం గమనార్హం. దీంతో ప్రస్తుతం తెలంగాణలో యాసంగి సీజన్‌లో పండిన సన్నవడ్లకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాలకు బాగా డిమాండ్ ఉంది. గద్వాల జిల్లా, నారాయణపేట, నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నియోజకవర్గంలో పండిన సన్న వడ్లను కర్ణాటక వ్యాపారులు భారీ మొత్తంలో కొనుగోలు చేస్తుండటం విశేషం. కర్ణాటకకు పొరుగున ఉన్న వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోనూ ఇలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయి. కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలోని 33 గేట్లకు ప్రస్తుతం మరమ్మతు పనులు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కర్ణాటకలోని రాయచూరు, బళ్లారి, కొప్పళ వంటి జిల్లాల్లో ఈసారికి క్రాప్ హాలిడే ప్రకటిస్తూ.. అక్కడి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో ఇప్పుడు తెలంగాణలో పండిన సన్న బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అదే సమయంలో బెంగళూరు నగరంలో ప్రజలు తినే సన్న బియ్యంలో ఎక్కువ భాగం.. ఈ జిల్లాల నుంచే వెళ్లేదని.. ఇప్పుడు అక్కడ క్రాప్ హాలిడే ప్రకటించడంతో.. మన సన్న వడ్లకు గిరాకీ పెరిగిందని.. పౌరసరఫరాల సంస్థ అధికారి ఒకరు వెల్లడించారు. కర్ణాటకలోని కొన్ని జిల్లాలకు చెబుతున్నారు.


# బండి భగీరథ్ స్నేహితులను విచారించిన పోలీసులు



**హైదరాబాద్ :** పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ స్నేహితులను పోలీసులు విచారి ంచారు. ఘటన జరిగిన రోజు ఏం జరిగిందో అతడి స్నేహితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకొని స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. కాగా, బాలికపై లైంగికదాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్‌ను ఎట్టకేలకు సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు.

నార్సింగిలోని పోలీసు అకాడమీ వద్ద శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో భగీరథ్‌ను అరెస్టు చేసినట్టు సైబరాబాద్ పోలీసు కమిషనర్ రమేశ్‌రెడ్డి వెల్లడించారు. దీంతో 9 రోజుల హైడ్రామాకు తెరపడింది. తన మైనర్ కుమార్తెను బండి భగీరథ్ లైంగిక వేధింపులకు గురిచేశారని ఆరోపిస్తూ ఆమె తల్లి ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. నల్గొండ జిల్లాకు చెందిన యువతి మృతి



**అమెరికా:** ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెరు వుగట్టుకు చెందిన గడసు నవ్య అనే యువతి షికాగోలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఎంఎస్ పూర్తి చేసి పార్ట్ టైం ఉద్యోగం చేస్తున్న నవ్య.. స్నేహి తులతో కలిసి కారులో వెళ్తుండగా వెనుక నుంచి మరో కారు ఢీకొట్టింది. ఈ ఘటనతో చెరువుగట్టులో విషాదం నిండింది. నవ్య భౌతికకాయాన్ని త్వరగా స్వగ్రామానికి రప్పిం చేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులు, తానా, ఆటా ప్రతి ధులతో సంప్రదింపులు జరుపుతు న్నారు. ఉన్నత ఆశయాలతో చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ తెలుగమ్మాయిని రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. నల్గొండ జిల్లాకు చెందిన యువతి షికాగో నగరంలో జరిగిన ఒక ఘోర ప్రమాదంలో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. వివరా ల్లోకి వెళితే.. నార్కట్‌పల్లి మండలం చెరు వుగట్టు గ్రామానికి చెందిన గడసు శ్రీనివాస్‌రెడ్డి కుమార్తె నవ్య ఉన్నత విద్యను అభ్యసించడం కోసం రెండున్నరేళ్ల క్రితం అమెరికా వెళ్లింది. అక్కడ విజయవ ంతంగా ఎంఎస్ పూర్తి చేసిన నవ్య.. ప్రస్తుతం షికాగోలో ఓ పార్ట్ టైం ఉద్యోగం చేస్తోంది. విధి నిర్వహణలో భాగంగా పని ముగించుకుని తన ముగ్గురు స్నేహితులతో కలిసి కారులో ఇంటికి వెళ్తున్న క్రమంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వీరు ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి అతివేగంగా దూసు కొచ్చిన మరో కారు బలంగా ఢీకొట్టడంతో.. నవ్య అక్కడికక్కడే మృతి చెందింది. చేతికొచ్చిన కుమార్తె అకస్మాత్తుగా, ఊహించని రీతిలో పరాయి దేశంలో మృత్యువాత పడటంతో నవ్య స్వగ్రామమైన చెరువుగట్టులో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎంతో భవిష్యత్తు ఉన్న కూతురు ఇక లేదనే వార్త వినగానే తండ్రి శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ సభ్యులు గుండె లవిసేలా కన్నీరుమున్నీరుగా విలపి స్తున్నారు. ఉన్నత ఉద్యోగం సాధించి కుటు ంబానికి ఆస రాగా నిలుస్తుందనుకున్న కూ తురు విగత జీవిగా మారడాన్ని వారు జీర్ణించు కోలేకపోత ున్నారు. నవ్య మరణవార్త తెలిసి గ్రామంలోని బంధువులు, స్థానికులు పెద్ద సంఖ్యలో ఆమె నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదారుస్తున్నారు. నవ్య అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# నేడు, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాలకు వర్షసూచన



**హైదరాబాద్ :** భానుడి భగభగలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు చల్లటి కబురు అందించింది. ఉపరితల చక్రవాత ఆవర్తనం ప్రభాంతో రాష్ట్రంలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవ కాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. దీంతో హైదరాబాద్, భద్రాద్రి కొత్త గూడెం, నల్లగొండ, వికారాబాద్, మహ బూబ్‌నగర్, కామారెడ్డి, మల్కాజిగిరి, రంగారెడ్డి,వనపర్తి,గద్వాల జిల్లాలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది .తెలంగాణ సమాచారంఅలాగే ఎల్లుండి నుంచి తెలంగాణలో ఎండల తీవ్ర మరింత పెరగ నుంది. దీంతో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ప్రజలు బయటలకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని ఎండల దృష్ట్యా అప్ర మత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# గోవుల అక్రమ రవాణా.. డీజీపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ



**హైదరాబాద్, మే 18:** తెలంగాణలో గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు ఎమ్మెల్యే బహిరంగ లేఖ రాశారు. శనివారం(మే 16) రాత్రి గోవులతో వెళ్తున్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని.. దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకొని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. చట్టం అందరికీ ఒకేలా ఉండాలని.. హిందువైనా, ఎంఐఎం నాయకులైనా ఒకే విధంగా చూడాలని అన్నారు. గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పోలీ సులు.. రాజకీయ ఒత్తిడికి లోను కాకుండా పని చేయాలని తెలిపారు. హిందువులపై మాత్రమే చర్యలు తీసుకుంటే ప్రజల్లో అనుమానాలు వస్తాయన్నారు. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం.. అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఎవరైనా చట్టం ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని రాజాసింగ్ లేఖలో స్పష్టం చేశారు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ఆస్తి కోసం వృద్ధ దంపతులపై కొడుకు, మనవళ్ల దారుణం



**పశ్చిమగోదావరి, మే 18:** మొగల్తూరు మండలం కొత్తాటలో దారుణం జరిగింది. ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను కొడుకు, మనవళ్లు కలిసి తీవ్రంగా కొట్టారు. వృద్ధులను హింసిస్తున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. గ్రామానికి చెందిన కొప్పనాతి సూర్యనారాయణ, కస్తూరి దంపతులకు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొద్దిరోజులుగా ఆస్తి కోసం కొడుకు ముత్యాలరాజు, మనవళ్లు కలిసి సూర్యనారాయణ దంపతులను వేధింపులకు గురిచేస్తున్నారు. ఆఖరికి కన్న తల్లిదండ్రులని చూడకుండా ముత్యాలరాజు.. వారిపై దాడికి తెగబడ్డాడు. ముత్యాలరాజుతో పాటు అతడి ఇద్దరు కొడుకులు రాధాకృష్ణ, శేఖర్ కూడా వృద్ధులనే కనికరం లేకుండా కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడి చేశారు.

కొడుకు, మనవళ్ల దాడిలో వృద్ధ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. వృద్ధులపై దాడి దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాలో రికార్డ్ అవగా.. వాటిని కూడా ధ్వంసం చేశారు. తీవ్ర గాయాలతో వృద్ధులు నర్సాపురం హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నారు. తల్లిదండ్రులపై జరిగిన దాడిని తెలుసుకున్న కూతుళ్లు పద్మావతి, లక్ష్మీ.. వెంటనే భీమవరం ఎస్పీ అద్నాన్ నయీంకి ఫిర్యాదు చేశారు. తమ తల్లిదండ్రులను సోదరుడు ముత్యాలరాజు, వారి ఇద్దరు కుమారులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల పనులు వేగవంతం చేయాలి: మంత్రి జనార్ధన్ రెడ్డి



**అమరావతి, మే 18 :** గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల పనులు వేగవంతం చేయాలని ఏపీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంలో సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు, పిషింగ్ హార్బర్ల పురోగతిపై మంత్రి ఈరోజు (సోమవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులు ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు. గ్రీన్‌ఫీల్డ్ పోర్టు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా సహకరిస్తుందని తెలిపారు .మూలపేట పునరావాస కల్పనపై చర్చ. .పోర్టులు, ఫిషింగ్ హర్బర్‌ల నిర్మాణంలో ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే, పరిష్కరిస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌ల పనులు మరింత వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశం చేశారు. మూలపేట పోర్టుకు సంబంధించి ప్రధానంగా ఉప్పు భూముల సమస్య, రోడ్డు, రైల్వే, ఆర్ అండ్ ఆర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సమస్యలు పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. మూలపేట గ్రామానికి పునరావాస కల్పనను వేగవంతం చేయడం ద్వారా డ్రెడ్జింగ్‌ను సకాలంలో పూర్తి చేయడంతో పాటు, ఈ ఏడాది ఆఖరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.డ్రెడ్జింగ్ పనులు మరింత వేగవంతం చేయాలి..

మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టుకు సంబంధించి బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్ పనులు మరింత వేగవంతం చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. మచిలీపట్నం పోర్టుకు రైల్వే అనుసంధానం, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని గ్రీన్‌ఫీల్డ్ పోర్టులను చేపట్టిన క్రమంలో వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు సహకరించాలని కోరారు. రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్టులో డ్రెడ్జింగ్, పునరావాసం వంటి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని మార్గనిర్దేశం చేశారు. మూడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టులతో పాటు, ఫేజ్1 ఫిషింగ్ హర్బర్‌ల పనులు కూడా సకాలంలో పూర్తి చేయాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు.

# జూన్ 1 నుంచి కాలువల్లోకి సాగునీరు.. మంత్రుల ప్రకటన

**అమరావతి, మే 18:** ఖరీఫ్-2026 సాగునీటి విడుదలపై మంత్రులు అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు సచివాలయంలో ఈరోజు(సోమవారం) సమీక్ష నిర్వహించారు. జూన్ 1 నుంచి కాలువల్లోకి సాగునీరు విడుదల చేస్తామని మంత్రులు ప్రకటించారు. రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాలువల్లో పూడిక తొలగింపు పనులను మే చివరికి పూర్తి చేయాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. గత సీజన్‌లో 2025-26 ఖరీఫ్‌లో 99.35 లక్షల ఎకరాలకు 888 టీఎంసీల నీటి సరఫరా చేశామని, రబీ సీజన్‌లో 23.67 లక్షల ఎకరాలకు 153 టీఎంసీల నీరు అందించామని మంత్రులు తెలిపారు. రాష్ట్ర రిజర్వాయర్లలో 461 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని వెల్లడించారు.



డెల్టా ప్రాంతాలకు నీటి విడుదల షెడ్యూల్ గోదావరి డెల్టాకు జూన్ 1 నుంచి సాగునీరు విడు దల చేయనున్నట్లు మంత్రులు ప్రకటించారు. కృష్ణా డెల్టాకు జూలై 1 నుంచి, నాగార్జున సాగర్ ఆయకట్టుకు జూలై చివరికి, కె.సి. కెనాల్‌కు జూలై 15 నుంచి, వంశధార ఆయకట్టుకు జూన్ 15 నుంచి సాగునీరు విడుదల చేస్తామని తెలిపారు.అధికారులకు హెచ్చరికలు..రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు వర్చువల్ మీటింగ్ నిర్వహించారు. ఖరీఫ్-2026 ప్రణాళికలు, ఎల్ నినో ప్రభావంపై సమీక్షించారు. రాష్ట్రవ్యా ప్తంగా విత్తనాలు, ఎరువులు అందు బాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఎరువులు పక్కదారి పడితే అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. యూరియా సరఫరా కోసం రైతులకు ప్రత్యేక కార్డులు అందజేస్తామని, అవసరం మేరకు ఆ కార్డు ద్వారా యూరియా తీసుకోవచ్చని తెలిపారు. ముందస్తు నిల్వలు వద్దని, రెండు-మూడు దశల్లో నానో యూరియా వినియోగించాలని సూచించారు. యుద్ధం కారణంగా యూరియా దిగుమ తులకు ఇబ్బందులు ఎదురయ్యే అవ కాశం ఉందని, అందువల్ల యూరి యా ను అవసరం మేరకు మాత్రమే వా డాల ని రైతులకు అచ్చెన్నాయుడు సూచించారు.

# ఆకివీడు రామాలయం నిర్మాణంపై సుప్రీం కోర్టు స్టేటస్ కో.. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు



**అమరావతి, మే 18 :** ఆకివీడులో రామాలయం నిర్మాణంపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రామా లయం నిర్మాణంపై స్టేటస్ కో విధించింది. సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి.. తదుపరి విచారణను 4 వారాలకు వాయి దా వేసింది. ఆకివీడులో రామాలయ నిర్మా ణాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలుకాగా ఇవాళ విచారణ జరిగింది. జడ శ్రావణ్ కుమార్ పిటిషనర్ తరఫున వాదనలు వినిపించారు .పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు రామాలయ నిర్మాణం రోజుకో మలుపు తిరుగుతోంది. ఆకివీడు రామాలయ నిర్మాణాన్ని సవాల్ చేస్తూ మొన్నటి వరకు హైకోర్టులో వరుసగా పిటిషన్లు దాఖలు కాగా.. తాజాగా సుప్రీంకోర్టులో దాఖలైంది. ఇవాళ విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. సుప్రీం కోర్టు ఆకివీడు రామాలయ నిర్మాణంపై స్టేటస్-కో కొనసాగించాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటిషనర్ తరఫున జడ శ్రావణ్ కుమార్ వాదనలు వినిపించారు.ఆకివీడు రామాలయం నిర్మాణ విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిల్ దాఖలు చేసినప్పుడు ఇచ్చిన ఉత్తర్వుల్ని సుప్రీం కోర్టు ధర్మాసనం స్టే ఇచ్చిందని లాయర్ జడ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆకివీడులో ఉన్న ప్రభుత్వం స్థలంలో ఎలాంటి మతపరమైన నిర్మాణాలు చేపట్టొద్దని కోర్టు ఆదేశించిందన్నారు. అధికారుల్ని, పోలీసుల్ని చెప్పుచేతల్లో పెట్టుకుని కొన్ని సంవత్సరాల నుంచి దళితులకు ఆరాధ్య దైవమైన గొంతెనమ్మ గుడిలో పూజలు చేస్తున్నవారి మనోభావాలు పట్టిస్తున్నారని ఆరోపించారు.

# ఏపీ మీదుగా మరో కొత్త ఎక్స్‌ప్రెస్ హైవే.. గంటన్నరలో బెంగళూరు, చెన్నైకి వెళ్లొచ్చు



**అమరావతి, మే 18 :** ఏపీ మీదుగా వెళ్లే మరో ఎక్స్‌ప్రెస్ వే పనులు ముగింపు దశకు వచ్చాయి. అటు కర్ణాటక, ఇటు తమిళనాడును కనెక్ట్ చేస్తున్న చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వే పనులు చిత్తూరు జిల్లాలో వేగంగా కొనసాగుతున్నాయి. మరో ఐదు నెలల్లో ఈ పనులు పూర్తిచేసి అందు బాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ వే అందుబాటులోకి వస్తే గంటన్న రలోనే అటు బెంగళూరు, ఇటు చెన్నైకి వెళ్లొచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలు, ఎక్స్‌ప్రెస్ వే పనులు వేగవంతమయ్యాయి. పొరుగు రాష్ట్రాలను కనెక్ట్ చేసే ప్రాజెక్టులకు సంబంధించిన పనులు తుది దశలో ఉన్నాయి. రాష్ట్రం మీదుగా వెళ్లే చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వే పనులు శరవేగంగా సాగు తు న్నాయి. ఏపీ పరిధిలోని మొగిలి ఘాట్‌లో 7 కిలోమీటర్లు, పలమనేరు వైపు గడ్డూరు దగ్గర 3 కిలోమీటర్లు పనులు మిగిలాయి. ఈ పనుల్ని వేగవంతం చేసే మరో ఐదు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వేకు సంబంధించి ప్రస్తుతం ఏనుగుల కోసం నిర్మిస్తున్న అండర్‌పాస్ పనులు జరుగు తున్నాయి. ఈ చెన్నై-బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వే మొత్తం 258 కిలోమీటర్లు రూ.17,930 కోట్ల వ్యయంతో చేపట్టారు.ఈ ఎక్స్‌ప్రెస్ వే చిత్తూరు జిల్లా పలమనేరు పరిధిలోని అటవీ మార్గం నుంచి వెళుతుంది. ఏపీ ఉంటుంది.

# 'అమరావతిలో 100 ఎకరాలు కొనుగోలు చేసిన బాలకృష్ణ సతీమణి'..

**అమరావతి, మే 18 :** సినీ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భార్య వసుంధర దేవి పేరుతో అమ రావతిలో వంద ఎకరాలు భూమి కొనుగోలు చేశారంటూ సోషల్ మీడియాలో ఆరోపణలు వస్తున్నాయి. ఎకరం రూ.20 లక్షలతో 100 ఎకరాలు కొనుగోలు చేసినట్లు పోస్టులు పెడుతున్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం రావెల, పాములపాడు ప్రాంతాల్లో ఈ భూములు కొనుగోలు చేసినట్లు ఆర్ఓఆర్ 1బీలు పోస్ట్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై బాలకృష్ణ కుటుంబం స్పందించాల్సి ఉంది.నందమూరి బాలకృష్ణ.. ఓ సీఎంకు తనయుడు, మరో సీఎంకు బావమరిది. అయినా సరే ఇప్పటి వరకూ ఆర్థిక లావాదేవీల విషయంలో ఇప్పటి వరకూ ఆయనపై ఎలాంటి ఆరోపణలు రాలేదు. ఆ మాటకొస్తే ఆయనే నలుగురికి సాయం చేసే మనిషి. ఓవైపు సినీ నటుడిగా రాణిస్తూనే, మరోవైపు రాజకీయాల్లోనూ బాలయ్య తనదైన మార్క్ చూపెట్టారు. హిందూపురం ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. అంతే కాదు బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. 1983 మొదలు ఇప్పటి వరకూ ఆయన క్లీన్ ఇమేజ్ మెయింటెయిన్ చేస్తూ.. తండ్రికి తగ్గ తనయుడు అనిపిం చుకుం టున్నారు.అయితే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరా దేవి పేరిట రాజధాని అమరావతి ప్రాంతంలో 100 ఎకరాల భూమిని కొనుగోలు చేశారంటూ సోషల్ మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి. వసుంధరా దేవి పేరిట ఎకరం రూ. 20 లక్షల చొప్పున అమరావతిలో 100 ఎకరాలు కొనుగోలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.2025 మార్చి, మే నెలల్లో గుంటూరు జిల్లాలోని తాడికొండ మండలం పాములపాడు, రావెల ప్రాంతాల్లో భూములు





కొనుగోలు చేసినట్లు 1బీ కాపీలతో సోషల్ మీడియాలో కొందరు పోస్టులు పెడుతున్నారు.వసుంధర దేవి భాగస్వామిగా ఉన్న క్లాసిక్ ఇన్ఫోటెక్ అనే కంపెనీ పేరుతో వీటిని కొనుగోలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు భూ రికార్డులకు సంబంధించిన ప్రభుత్వ వెబ్‌సైట్ మీభూమిలోనూ ఈ వివరాలు కనిపిస్తున్నాయి. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పాములపాడు గ్రామంలో 5128 ఖాతా నంబరుతో వసుంధర దేవి పేరుతో భూములు కొనుగోలు చేసినట్లు చూపిస్తోంది. ఆలాగే రావెల గ్రామంలో 5176 ఖాతా నంబరుతో భూములు ఉన్నట్లు చూపిస్తోంది.మరోవైపు సంగతి తెలిసిందే.

# రాకెట్ ల్యాబ్ పేరుతో ఘరానా మోసం.. బాధితులకు భారీగా టోకరా

**పల్నాడు జిల్లా, మే 18 :** పల్నాడు జిల్లాలో రాకెట్ ల్యాబ్ పేరుతో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. తక్కువ మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెడితే భవిష్యత్తులో విడతల వారీగా రూ.25 కోట్ల వరకు వస్తాయని నమ్మబలికి వందలాది మంది నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల్లో ఈ మోసం పెద్ద ఎత్తున జరిగింది. ఈ ఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అత్యాశకు పోయి మోసపోయిన బాధితులు..పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రూ.3వేల నుంచి రూ.11 వేలు కడితే విడతల వారీగా రూ.25 కోట్లు వస్తాయని కేటుగాళ్లు బురిడీ కొట్టించారు. అత్యాశకుపోయి డబ్బులు కట్టి పలువురు బాధితులు మోసపోయారు. నరసరావుపేటలో 263 మంది సహా చిలకలూరిపేట మరికొందరు.. ఇలా మొత్తం సుమారు 500 మంది నుంచి కేటుగాళ్లు డబ్బులు వసూలు చేశారు. ప్రధాన



నిందితుడు చిలకలూరిపేట మండలం గొట్టిపాడుకి చెందిన వెంకట్రావుతో సహా ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల చర్యలు..కేసానుపల్లి వీఆర్వో ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశారు. నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదైంది. నాగండ్ల వెంకట్రావు, అతని కుమారుడు వంశీ, భార్య, పీపీ నీరజలపై కూడా కేసు నమోదైంది. వీరు పలు ప్రాంతాల్లో కార్యాలయాలు ఓపెన్ చేసి మరీ దందా కొనసాగించినట్లు పోలీసులు తెలిపారు. నరసరావుపేట, చిలకలూరిపేటలో నింది తులపై కేసులు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇంధన ధరల పెంపును నిరసిస్తూ ఏపీలో వైసీపీ నిరసనలు

**అమరావతి :** కేంద్రం ఇటీవల పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించింది. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో శాంతియుతంగా ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. గుంటూరులో జరిగిన ఆందోళనలో మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో కన్నా ఏపీలోనే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఆరోపించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం కమీషన్లు వచ్చే పనులు మాత్రమే చేస్తుందని మండిపడ్డారు. పొదుపు పేరుతో డ్రామాలు, స్టంట్‌లు చేస్తున్నారని విమర్శించారు.ముగ్గుర్ని కంటే ముప్పై వేలు,



నలుగురిని కంటే నలభై వేలు ఇస్తామని అంటున్న చంద్రబాబు పిల్లల్ని కనమని చెప్పే నైతికత లేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ ఏపీలో ఆర్టీసీని ప్రైవేటీకరించడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అప్పులు చేసి అమరావతిపై పెట్టడం దారుణమని ఆరోపించారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే కొరముట్ల లాగించారు.

# ఏపీలో సంచలనమైన కేసులను త్వరితగతిన విచారించడానికి మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు : హోం మంత్రి అనిత

**అమరావతి :** ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం తిరుమలను దర్శిం చుకున్నారు. ఉదయం ఆమె స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరుపతిలోని స్పెషల్ సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీలు చేశారు. జైలులో ఖైదీలకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సంచలనమైన



కేసులను త్వరితగతిన విచారించడానికి మరిన్ని ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఖైదీల్లో పరివర్తన కోసం జైల్ సిబ్బంది అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. జైలు నుంచి పెరోల్‌పై వచ్చే వారిపై కూడా నిఘా ఉంచుతున్నామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపట్టి , ఖైదీల భద్రత , ఖైదీల్లో పరివర్తన తీసుకొస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ద్వారా జైలు, పోలీసు, అగ్నిమాపక శాఖల్లో ఖాళీలు భర్తీ చేస్తున్నామని వెల్లడించారు.

# చిత్తూరులో ఘరానా మోసం.. దొంగల ముఠాతో చేతులు కలిపిన పోలీసులు!

**చిత్తూరు, మే 18:** రక్షణ కల్పించాల్సిన పోలీసులే దొంగలతో చేతులు కలిపి బాధితుడిని నిలువునా దోచుకున్న ఉదంతం చిత్తూరు జిల్లాలో వెలుగుచూసింది. గంగాధర నెల్లూరు (జీడీ నెల్లూరు) పరిధిలో జరిగిన ఒక ఘరానా మోసంలో చిత్తూరు ట్రాఫిక్ ఏఎస్సై, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కీలక పాత్ర పోషించడం పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపుతోంది. దొంగల ముఠాతో కలిసి ఓ వ్యక్తి నుంచి ఏకంగా పది లక్షల రూపాయలు కాజేసిన వ్యవహారంలో నిందితులైన పోలీసులను ఉన్నతాధికారులు అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం... చిత్తూరు ట్రాఫిక్ విభాగంలో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న లోకనాథం, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రవిచంద్రన్ ఒక దొంగల




ముఠాతో చేతులు కలిపారు. పక్కా స్కెచ్ ప్రకారం.. బాధితుడిని ట్రాప్ చేసి, బెదిరింపులకు గురిచేసి అతని వద్ద నుంచి రూ. 10 లక్షల నగదును లాక్కున్నారు. బాధితుడు ధైర్యం చేసి ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో ఈ ఖాకీల అసలు రంగు బయటపడింది. అయితే, ఈ దోపిడీ వెనుక ఉన్న అసలు దందా ఏంటనేది ఇప్పుడు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. సదరు ముఠాతో పోలీసులు చేతులు కలిపింది 'టెంకాయల వ్యాపారం' పేరిట మోసం చేయడానికా? లేక 'దొంగ నోట్ల చలామణి' వ్యాపారంలో భాగస్వామ్యులై ఈ దోపిడీకి పాల్పడ్డారా? అనే కోణంలో పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. బాధితుడిని ముంచిన ట్రాఫిక్ ఏఎస్సై లోకనాథం, హెడ్ కానిస్టేబుల్ రవిచంద్రన్‌లతో పాటు ఈ దోపిడీ ముఠాలోని ఇతర సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులందరిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

# ఉమర్ ఖాలిద్‌కు బెయిల్ నిరాకరణ.. సొంత ధర్మాసనం ఉత్తర్వులను విమర్శించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** ఫిబ్రవరి 2020 నాటి ఢిల్లీ అల్లర్ల కేసులో జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం మాజీ నాయకులు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు సుప్రీం కోర్టు ఈ ఏడాది జనవరిలో బెయిల్ నిరాకరించింది. ఈ కేసులో మిగతా నిందితులకు బెయిల్ వచ్చింది. అయితే, వీరికి బెయిల్ ఇవ్వకపోవడంపై తాజాగా తన సొంత తీర్పును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఇది రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొంది. ఈ సందర్భంగా గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించింది.ఢిల్లీ అల్లర్ల కుట్ర కేసులో జేఎన్‌యూ మాజీ విద్యార్థి నాయకులు ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్ నిరాకరిస్తూ ఇటీవల తన సొంత ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కఠినమైన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ) కింద కేసులలో కూడా 'బెయిల్ అనేది నియమం, జైలు అనేది మినహాయింపు' అని సుప్రీంకోర్టు సోమవారం పునరుద్ఘాటించింది. ఈ సందర్భంగా 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ కేఏ నజీబ్' చారిత్రాత్మక కేసులో విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పును సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించింది.

ఖాలిద్, ఇమామ్‌లకు బెయిల్ నిరాకరించడం ఆ తీర్పు నీరుగార్చేలా ఉందని జస్టిస్ బీవీ నాగరత్న, ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. "చట్టానికి కట్టుబడి ఉండే తీర్పును నీరుగార్చలేరు లేదా విస్మరించలేరు" అని జస్టిస్ భూయాన్ అన్నారు. ఖాలిద్‌కు బెయిల్ నిరాకరించిన ఇద్దరు న్యాయమూర్తులు.. "బెయిల్ అనేది నియమం, జైలు అనేది మినహాయింపు' అని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం గతంలో ఇచ్చిన తీర్పును విస్మరించారని ఆయన ఎత్తి చూపారు. సీసీఏ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీలో చేపట్టిన ఆందోళనలు చివరకు ఘర్షణలకు దారితీసిన విషయం తెలిసిందే.

నార్కో-టెర్రర్ కేసులో జూన్ 2020 నుంచి జైల్లో ఉన్న జమ్మూ కశ్మీర్‌కు చెందిన సయ్యద్ ఇఫ్తికార్ అంద్రాబీకి బెయిల్ మంజూరు సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ అల్లర్ల కుట్ర కేసుకు సంబంధించిన బెయిల్ పిటిషన్లను తిరస్కరించి, కేఏ నజీబ్ తీర్పులో నిర్దేశించిన సూత్రాలను సరిగ్గా పాటించడంలో విఫలమైందని పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు ప్రత్యేక ద్విసభ్య ధర్మాసనం, విచారణ ప్రక్రియలో జాప్యం జరిగిందన్న కారణంతో ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్‌లకు బెయిల్‌ను నిరాకరించిన సంగతి తెలిసిందే.

ఉపా చట్టం సెక్షన్ 43డి(5) కింద ఉన్న కఠినమైన బెయిల్ నిబంధనలకు కేఏ నజీబ్ తీర్పు కేవలం ఒక చిన్న మినహాయింపు మాత్రమేననే అభిప్రాయాన్ని తెలియజేస్తోందని కోర్టు సోమవారం పేర్కొంది. ఇక, అదే ధర్మాసనంలో వ్యాఖ్యానించారు.

# అహ్మదాబాద్ విమానం ప్రమాదం.. ఏడాది తర్వాత వెలుగులోకి మరో హృదయవిదారక విషయం




**అహ్మదాబాద్ :** గతేడాది జూన్ 12న అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌లో హీత్రూ ఎయిర్‌పోర్ట్‌కు 240 మంది ప్రయాణికులు, సిబ్బందితో బయలుదేరింది ఎయిరిండియా విమానం. కానీ, టేకాఫ్ అయిన కొద్ది సేపటికే ఈ విమానం ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఒక్క ప్రయాణికుడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రయాణికులు, సిబ్బంది, కూలిపోయిన భవనంలోని మెడికల్ స్టూడెంట్లు సహా 260 మందికిపైగా చనిపోయారు. ఈ ఘటనకు పైలట్ తప్పిదమే కారణమనే ప్రచారం కూడా జరిగింది.గతేడాది జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదానికి సంబంధించి మరో కన్నీళ్లు పెట్టించే అంశం వెలుగుచూసింది. ఎయిరిండియా విమానం నడుపుతోన్న పైలట్ సుమిత్ సబర్వాల్.. చివరి వరకూ ప్రయాణికులను కాపాడేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఆయన ప్రాణాలు కోల్పోవడానికి ముందు స్టీరింగ్ కాలమ్‌ను బలంగా పట్టుకుని ఉన్నట్లు బాధితుల బంధువు ఒకరు తాజాగా గుర్తుచేసుకున్నారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనం పేర్కొంది. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం.. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన సంగతి తెలిసిందే.అహ్మదాబాద్ విమానం ప్రమాదంలో ప్రయాణికులు, విమాన సిబ్బంది, మెడికల్ కాలేజీ విద్యార్థుల సహా 260 మంది మృతి చెందారు. కానీ, ఒక్కడు మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు. రోమిన్ వోహ్రా అనే వ్యక్తి మాట్లాడుతూ.. తమ కుటుంబానికి చెందిన ముగ్గురు చనిపోయారని చెప్పారు. కోవిడ్-19 సమయంలో అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ అసిస్టెంట్‌గా పనిచేశానని, ఆ పరిచయాలతోనే తమవారిని గుర్తించేందుకు మార్చురీలోకి వెళ్లే అవకాశం వచ్చిందన్నారు. అక్కడ దృశ్యాలను తాను ఎన్నటికీ మర్చిపోలేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక మహిళ ఒడిలోనే కాలిపోయిన పసిపాప మృతదేహం, ఛిద్రమైన మరెన్నో దేహాలు అక్కడ పడి ఉన్నాయని అన్నారు. మూడేళ్ల వయసున్న తన మేనకోడలి శవం కోసం వెతుకుతున్నప్పుడు ఈ హృదయవిదారక దృశ్యాలు కనిపించినట్లు చెప్పారు.అయితే, కెప్టెన్ సుమిత్ సబర్వాల్ మృతదేహాన్ని చూసినప్పుడు తన మనసు చలించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. "సీటులో ఆయన కూర్చున్న భంగిమలోనే మృతదేహం ఉంది.. వెనకభాగం కాలిపోగా.. ముందుభాగం మామూలుగా ఉంది.. ఆయన యూనిఫామ్, షూ కూడా చెక్కుచెదరలేదు.. ప్రమాద సమయంలో విమానాన్ని నియంత్రించడానికి ఉపయోగించే స్టీరింగ్ కాలమ్ పైలట్ చేతిలోనే ఉండటం నన్ను మరింత దిగ్భ్రాంతికి గురిచేసింది" అని వోహ్రా తెలిపారు. మార్చురీలో సుమిత్ సబర్వాల్ మృతదేహాన్ని విడిగా ఉంచినట్లు తెలిపారు.ప్రమాద సమయం లేదా విమానం నుంచి మృతదేహాన్ని బయటకు తీసేటప్పుడో అది విరిగి ఉండొచ్చని అన్నారు. మార్చురీలో ఉన్న మరో డాక్టర్ కూడా వోహ్రా వెల్లడించిన తెలుస్తోంది.

# కేరళ సీఎంగా సతీశన్ ప్రమాణస్వీకారం.. పలు రాష్ట్రాల సీఎంలు హాజరు, తమిళనాడు సీఎం విజయ్ ఎందుకు రాలేదు..?



**కేరళ:** కేరళ నూతన ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ నుంచి వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తదితరులు హాజరయ్యారు. అయితే భద్రతా కారణాలు, విపరీతమైన ప్రజా రద్దీ దృష్ట్యా తమిళనాడు సీఎం విజయ్ ఈ వేడుకకు రాలేకపోయినట్లు తెలిసింది. అలాగే కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ తన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కోసం అమెరికా వెళ్లడంతో కార్యక్రమానికి హాజరుకాలేదు.కేరళ నూతన ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేశారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో గవర్నర్ అర్లేకర్ ఆయనచేత ప్రమాణస్వీకారం చేయించారు. సతీశన్‌తో పాటుగా 20 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్, కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, బీజేపీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ తదితరలు హాజరయ్యారు. ఆహ్వానం ఉన్నా.. తమిళనాడులో కాంగ్రెస్ పార్టీతో జత కట్టినా.. సీఎం విజయ్ మాత్రం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కాలేదు.విజయ్‌కు కేరళలో విపరీతమైన మాస్ ఫాలోయింగ్ ఉంది. గతంలో ఆయన కేరళలో పర్యటించిన ప్రతిసారీ వేలాది మంది అభిమానులు రోడ్లపైకి రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇప్పటికే ఈ ప్రమాణ స్వీకారానికి దేశవ్యాప్తంగా పలువురు వీఐపీలు, వేలాది మంది ప్రజలు వస్తుండటంతో.. విజయ్ కూడా వస్తే రద్దీ మరింత పెరిగి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని భద్రతా అధికారులు నివేదిక ఇచ్చారు. పరిపాలనాపరమైన బిజీ షెడ్యూల్స్, భద్రతా కారణాల దృష్ట్యా విజయ్ ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.అలాగే కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువ నంతపురం ఎంపీ శశి థరూర్ కూడా ఈ కార్యక్రమానికి దూరంగా ఉండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఆయన ముందే క్లారిటీ ఇస్తూ ట్విట్టర్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. తాను చదివిన టఫ్ట్స్ యూనివర్సిటీకి చెందిన ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీ గ్రాడ్యుయేషన్ వేడుకలో ప్రసంగించడానికి, అలాగే తన బ్యాచ్ 50వ వార్షికోత్సవ రీయూనియన్‌కు హాజరయ్యేందుకు అమెరికా వెళ్తున్నట్లు తెలిపారు. తన సహచరుడు వీడీ సతీశన్ సీఎం అవుతున్న వేడుకను మిస్ అవ్వటం బాధగా ఉందన్నారు. అయితే, కేరళ కాంగ్రెస్ లీడర్‌షిప్‌తో థరూర్‌కు ఉన్న అంతర్గత విభేదాల వల్లే ఆయన ఈ కార్యక్రమానికి రాలేదనే ప్రచారం జరుగుతోంది.

# 'కొత్త వారి నుంచి ఎక్కువ ఆశించొద్దు..' సీఎం విజయ్ పాలనపై కమల్ హాసన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**తమిళనాడు :** తమిళనాడు కొత్త సీఎం విజయ్ పరిపాలనను అంచనా వేయడానికి కనీసం ఆరు నెలల సమయం కావాలని ఎంఎన్ఎం అధినేత కమల్ హాసన్ అన్నారు. మదురై ఎయిర్‌పోర్ట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన ఆయన.. రాజకీయాల్లో కొత్తవారిని తక్కువ అంచనా వేయరాదని అలాగే వారి నుంచి ఎక్కువ ఆశించకూడదని పేర్కొన్నారు. తమిళ వ్యక్తి స్థాపించే ఏ పార్టీ అయినా ద్రవిడ పార్టీయేనని స్పష్టం చేశారు. తనపై రజనీకాంత్ చేసిన వ్యా ఖ్యలపై స్పందిస్తూ.. తామిద్దరి మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉందే తప్ప అసూయ లేదని తమది గొప్ప క్రీడా స్ఫూర్తి అని కమల్ హాసన్ వెల్లడించారు.తమిళనాడు నూతన ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ పరిపాలనపై ఇప్పుడే ఒక అంచనాకు రాలేమని ఎంఎన్ఎం అధినేత, రాజ్యసభ ఎంపీ కమల హాసన్ అన్నారు. దానికి కనీసం ఆరు నెలల సమయం ఇవ్వాలని పేర్కొన్నారు. రెండు రోజులు లేదా పదిహేను రోజుల్లోనే ఒకరి పరిపాలనను అంచనా వేయడం కేవలం జ్యోతిష్యానికే సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఆదివారం (మే 17) మదురై ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడిన కమల్ హాసన్.. రాజకీయాల్లోకి కొత్తవారు రావడం కొత్తేమీ కాదన్నారు.స్వతంత్ర భారతదేశం ఏర్పడినప్పుడు అప్పటి ప్రభుత్వంలో ఉన్న మంత్రులందరూ రాజకీయాలకు కొత్తవారేనని ఆయన గుర్తుచేశారు. అందువల్ల రాజకీయాల్లోకి కొత్తగా వచ్చే వారిని మనం తక్కువ అంచనా వేయకూడదని అన్నారు. అదే సమయంలో వారి నుండి అతిగా ఏమీ ఆశించకూడదని చెప్పారు. ప్రజలు ఓట్లేసి గెలిపించారు కాబట్టి ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో నిశితంగా గమనించాలని తాము కూడా నిరంతరం పర్యవేక్షిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇక ద్రవిడ పార్టీలు కాకుండా తమిళనాడులో ఏర్పాటైన నూతన ప్రభుత్వం గురించి మీడియా ప్రశ్నించగా కమల్ హాసన్ ఆసక్తికర సమాధానం ఇచ్చారు.తమిళనాడుకు చెందిన, తమిళం మాట్లాడే ఏ వ్యక్తి పార్టీ స్థాపించినా అది ద్రవిడ పార్టీయే అవుతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇక విజయ్ ముఖ్యమంత్రి అవ్వటంపై సూపర్ స్టార్ రజనీకాంత్ స్పందిస్తూ.. 'ఒకవేళ కమల్ హాసన్ సీఎం అయ్యుంటే తాను ఈర్ష్య పడేవాడిని' అంటూ సరదాగా చేసిన వ్యాఖ్యలపై కూడా కమల్ స్పందించారు. తామిద్దరం సినిమాల్లో ఆరోగ్యకరమైన పోటీని ఎదుర్కొన్నామే తప్ప ఎప్పుడూ ఒకరిపై ఒకరు అసూయ పడలేదన్నారు. తమిళనాడులోనే తామిద్దరం అత్యుత్తమ క్రీడా స్ఫూర్తి కలిగిన వ్యక్తులమని చెప్పు కొచ్చారు. తాము చిత్ర పరిశ్రమలో ఉన్నామని, ఒకవేళ క్రికెట్ ఆడినా కూడా ఇలాగే క్రీడా స్ఫూర్తితో నవ్వుతూ సమాధానమిచ్చారు.

# ప్రైవేటు ఉద్యోగులకు 2 రోజుల వర్క్ ఫ్రమ్ హోమ్.. ప్రభుత్వం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ఇందన పొదుపు కోసం ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ముఖ్యమంత్రులు, ఇతర ప్రజా ప్రతినిధులు కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను తగ్గించారు. తాజాగా ఢిల్లీ ప్రభుత్వం ఇంధన పొదుపు చర్యలు చేపట్టింది. ప్రైవేట్ కంపెనీలు వారంలో రెండు రోజుల వర్క్--ఫ్రమ్--హోమ్ విధా నాన్ని అమలుచేయాలని సూచించింది. అలాగే కార్యాలయాలు పనివేళలను మార్చుకోవాలని, ఉద్యోగులు కార్ పూలింగ్, ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని సూచిం చింది.దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు పొదుపు చర్యలు మొదలయ్యాయి. కేంద్రమంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఇంధనాన్ని పొదుపు చేస్తున్నారు. ఢిల్లీ ప్రభుత్వం కూడా ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలకు కీలక సూచనలు చేసింది. ఇకపై వారానికి రెండు రోజులు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అవలంభించాలని సూచించింది. అలాగే ఆఫీసులు పనిచేసే వేళల్లో మార్పులు చేయా లని, ఉద్యోగులు కార్‌పూలింగ్, ప్రజా రవా ణాను వినియోగించుకునేలా చూడాల న్నారు. ఆస్పత్రులు, మున్సిపాలిటీ, పారిశుద్ధ్యం, విద్యుత్, ఆరోగ్య సంస్థలు వంటి అత్యవసర విభాగాలకు సంబంధించి సేవలు అందించే ప్రైవేట్ సంస్థలకు మినహాయింపు ఇచ్చారు. ఢిల్లీలో ప్రతిరోజూ ప్రైవేట్ ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లి వచ్చేందుకు బైకులు, కార్లు ఉపయోగిస్తున్నారు.. ఈ కారణంగా రోజువారీగా అధిక మొత్తంలో ఇంధన వినియోగం అవుతుంది. అందుకే వారంలో రెండు రోజుల పాటూ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేయాలని సూచించింది. ఇంటి నుంచే పనిచేసుకునేలా ఉద్యోగులకు అవకాశం కల్పిస్తే ఇంధన వినియోగాన్ని తగ్గించుకోవ చ్చంటు న్నారు. వర్క్--ఫ్రమ్--హోమ్ విధానంతో ఇంధన వినియోగాన్ని భారీగా తగ్గించే అవకాశాల ఉన్నాయ ంటున్నారు. దేశవ్యాప్తంగా ఇంధనం పొదుపు చేసేందుకు మంచి నిర్ణయం అంటున్నారు. ఎందుకంటే ఢిల్లీతో పాటుగా చుట్టుపక్కల ప్రాంతాల్లో ఐటీ, ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్, పారిశ్రామిక సంస్థలు, కర్మాగారాలు, షాపులు, వాణిజ్య సంస్థలు ఉన్నాయి. వీరందరికి వారానికి రెండుసార్లు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఇంధన పొదుపుతో పాటుగా రద్దీ సమయాల్లో రోడ్లపై వాహనాల భారాన్ని తగ్గుతుందంటు న్నారు .అలాగే విడతల వారీగా కార్యాలయాలు పని గంటలను అమలు చేస్తే ఎంతో ఉపయోగంగా ఉంటుంద ంటు న్నారు. మొత్తం మీద ఢిల్లీ సర్కార్ వర్క్ ఫ్రమ్ దిశగా తొలి అడుగు వేసింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా వర్క్ ఫ్రమ్ హోమ్ దిశగా ఆలోచనలు చేస్తున్నాయి.

# స్టాలిన్ బాటలోనే సీఎం విజయ్.. తమిళనాడులో సామాన్య ప్రజల కోసం గొప్ప నిర్ణయం




**తమిళనాడు:** తమిళనాడు సీఎం విజయ్ పాలనలో దూసుకెళుతున్నారు. సంక్షేమ పథకాలతో పాటుగా ప్రజల సమస్యల పరిష్కారంపై ఫోకస్ పెట్టారు. సీఎం విజయ్ తనకు కాన్వాయ్ కారణంగా ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. మాజీ సీఎం స్టాలిన్ బాటలోనే విజయ్ కూడా నడుస్తున్నారు. తన కాన్వాయ్ వెళ్లే సమయంలో ప్రజలకు ఇబ్బంది కలగకూడదు అన్నారు. దీనికోసం ఓ ఏర్పాటు చేశారు.తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారులతో సమీక్షలు చేస్తూ సమస్యల పరిష్కారంపై ఫోకస్ పెట్టారు. పాలనాపరంగా కొన్ని సంస్కరణలు తీసుకొస్తున్నారు. తాజాగా విజయ్ తన కాన్వాయ్ వెళ్లే సమయంలో ప్రజలకు ట్రాఫిక్‌పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా మార్పులు చేశారు. చెన్నైలోని నీలాంకరైలోని నివాసం నుంచి తమిళనాడు సచివాలయం 17 కిలోమీటర్ల దూరం ఉంది. ప్రతిరోజూ విజయ్ రాకపోకలు సాగించే సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా.. నీలాంకరై నుంచి సచివా లయం వరకు రోడ్డుకు ఒకవైపు ట్రాఫిక్ కోన్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్‌ను వాటి మధ్యలో పంపుతున్నారు.తాజాగా తీసు కున్న ఈ నిర్ణయంతో సామాన్యులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు అంటున్నారు. సీఎం విజయ్ వెళుతున్న సమయంలో ఇతర వాహనాలు ఆటంకాలు లేకుండా సాఫీగా వెళుతున్నాయి. అలాగే సామాన్యులు సిగ్నల్స్ దగ్గర ఎక్కువసేపు వేచి ఉండే అవసరం లేకుండా పోయింది. ముఖ్యమంత్రి విజయ్ వెళ్లిపోయిన తర్వాత పోలీసులు ఆ కోన్లను తొలగిస్తారు.. అప్పుడు వాహనాలు మరింత ఫ్రీగా వెళతాయి. సీఎం విజయ్ కాన్వాయ్ వెళుతున్న సమయంలో ఈ పద్ధతిని ఫాలో అవుతున్నారు. దీంతో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోతోంది.వాస్తవానికి గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న ఎంకే స్టాలిన్ కూడా తన కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కీలక ఆదేశాలు జారీ చేసి అమలు చేశారు. 2021లో ఎంకే స్టాలిన్ కాన్వాయ్ రోడ్డుపై వెళ్లే సమయంలో ట్రాఫిక్ ఆపొద్దని పోలీసుల్ని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించమని కోరారు. అప్పటి సీఎం స్టాలిన్ కాన్వాయ్ కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిందనే విమర్శలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.ముఖ్యమంత్రితో పాటుగా వీఐపీల రాకపోకల కోసం ట్రాఫిక్‌ను నిలిపివేయబోమని తమిళనాడు ప్రభుత్వం మద్రాస్ హైకోర్టుకు తెలియజేసింది.

# జైలులో నటుడు దర్శన్ ఆత్మహత్యా యత్నంపై వదంతులు.. తీవ్ర ఉద్రిక్తత



**బెంగళూరు:** కన్నడ చలనచిత్ర నటుడు, ఒక హత్యకేసులో నిందితుడు దర్శన్ తూగుదీప బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్టు వదంతులు రావడం సోమవారంనాడు తీవ్ర సంచలనమైంది. దీంతో జైలు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉద్రిక్తత తలెత్తింది. నిజానిజాలను నిర్ధారిం చేందుకు జైలు సీనియర్ తక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం ఈ వదంతుల్లో ఎలాంటి నిజం లేదని ప్రకటించారు.ఆదివారం రాత్రి నుంచే ఈ వదంతలు వ్యాప్తి చెందాయని, దీంతో జైలు ల్యాండ్ లైన్‌కు వరుస ఫోన్లు వచ్చాయని జైలు సిబ్బంది తెలిపారు. అయితే అలాంటి ఘటనలేవీ చోటుచేసుకోలేదని సీని యర్ జైలు అధికారులు ధ్రువీకరించారు. దీనిపై జైళ్ల శాఖ డీజీపీ అలోక్ కుమార్ మాట్లాడుతూ, సినీ నటుడు దర్శన్ ఆత్మయత్నానికి పాల్పడినట్టు వచ్చిన వదంతుల్లో ఎంతమాత్రం నిజం లేదని చెప్పారు. వదంతులు నమ్మి ఎవరూ పరప్పన్ అగ్రహార సెంట్రల్ జైలుకు రావద్దని, దర్శన్ క్షేమంగానే ఉన్నారని తెలిపారు. పెళ్లిరోజు..మరోవైపు, మంగళవారంనాడు తన పెళ్లిరోజు అయి నందున కుటుంబ సభ్యులను కలుసు కునేం దుకు అనుమతించాల్సిందిగా కోర్టును దర్శన్ కోరారు. దీనిపై కోర్టు ఇంకా నిర్ణయం తీసుకో లేదని తెలిసింది. నటి పవిత్రాగౌడ్‌కు అసభ్య సందేశాలు పంపినందుకు రేణుకాస్వామి అనే యువకుడిని హత్య చేశారనే ఆరోపణలను దర్శన్ ఎదుర్కొంటున్నారు.

# మహారాష్ట్రలో పెళ్లి బృందాన్ని ఢీకొన్న కంటైనర్.. 10మందికి పైగా మృతి




**మహారాష్ట్ర :** మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ముంబై - అహ్మదాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఈ ప్రమాదంలో 10 మందికిపైగా మృతిచెందగా, మరో 25 మందికి పైగా గాయపడ్డారు. సమాచారం అందగానే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ట్రక్కును ఢీకొన్న కంటైనర్..పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రక్కును వేగంగా వచ్చిన కంటైనర్ ఢీకొట్టింది. కంటైనర్ ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా దెబ్బతింది. ఘటనాస్థలిలోనే పదిమందికి పైగా మృతిచెందారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. ముంబై-అహ్మదాబాద్ హైవేపై ఈ ఘటన జరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగింది. పోలీసులు సహాయక చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాద ఘటనతో పెళ్లి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

# సంక్షోభాల సృష్టికర్తలు...మన పాలకులు !

ప్రపంచంలో ఎప్పుడూ ఏదో ఓ సంక్షోభం వస్తూనే ఉంటుంది. ఇరాన్ సంక్షోభం ఇంకా ముగియలేదు. ట్రంప్ మరోమారు రంకెలు వేస్తున్నారు. బాంబులు వేస్తామని బెదిరిస్తున్నారు. ఇదే జరిగితే మరింత ఆర్థిక సంక్షోభం తప్పేలా లేదు. ఈ సంక్షోభాలకు భయపడి సంసారం చేద్దామ లేక ఇల్లు చక్కబెట్టుకుందామా అన్నది పాలకులు ఆలోచన చేయాలి. ముఖ్యంగా ప్రధాని మోడీ ఆర్థిక చర్యలు దిద్దుబాటు లాగా లేవు. కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన వేళ కేవలం కాన్వాయ్‌లో కార్లు తగ్గించడంతో సరిపెట్టేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్త చిన్నాభిన్నం అవుతోంది. ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోంది. సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయి. వేలకోట్లు వడ్డీలు కట్టడానికే వెచ్చిస్తున్నాయి. ఇందులో తెలుగు రాష్ట్రాలు ముందు న్నాయి. అప్పులు చేసి మరీ పథకాలు అమలు చేస్తున్నారు. ఇంట్లోకి వెళ్లి వండిపెట్టడమే తరువాయి అన్నట్లుగా పథకాలను వండి వారుస్తున్నారు. దీంతో ప్రభుత్వాన్ని నడపడానికి నిత్యం అప్పులు చేయడం, ఉన్న భూములను అమ్మేయడం అలవాటు చేసుకున్నారు. ఓట్ల కోసం నానాగడ్డి కరుస్తారనడానికి ఈ పథకాలే నిదర్శనం. ఇకపోతే పొదుపు విషయంలో ప్రజాప్రతినిధులకు లెక్కేలేదు. గతంలో మంత్రులు, ముఖ్యమంత్రులు సాధారణ ప్రజల్లాగా విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ఏకంగా ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. హెలికాప్టర్లకు కొదవే లేదు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అత్యవసరంగా వెళ్లడానికి వేరు. కానీ ప్రతి కార్యక్రమం కోసం విమానాలు, హెలికాప్టర్లు విచ్చలవిడిగా వాడేస్తున్నారు. చంద్రబాబు అయితే స్వచ్ఛాంద్ర, పెన్షన్ల పంపిణీకి చేస్తున్న ఆర్భాటం అంతాఇంతాకాదు. వీటికి వెళ్లకుండా కార్యక్రమాలను నడిపించేవచ్చు. కానీ ఆయన నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ప్రజల్లో ఉండడం కోసం నానా తంటాలు పడుతుంటారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటన్నది బాబు చెప్పాలి.

అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారన్నది తెలియదు. అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని ఊరేగుతున్నారు. మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు. ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారని కేంద్రమే ప్రకటించింది. అయినా భద్రతను కుదించడం లేదు. ఈ విషయంలో చంద్రబాబు ఆదర్శమని చెప్పాల్సిందే. హంగూ ఆర్భాటంలో ఆయన ముందుంటారు. ఆయిల్ సంక్షోభంతో ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ అడుగు ముందుకేసి మరింత జాగ్రత్తలు చేపట్టారు. మహానాడును సైతం వర్చువల్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అయితే తమ కార్యక్రమాల్లో పొదుపు పాటించి, దుబారా ఖర్చులు తగ్గించుకోగలిగితే మంచిదే. కానీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు హంగూ ఆర్భాటం పెరిగింది. దుబారా అని



ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు.

ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నది కనిపించడం లేదు. మితిమీరిన ఖర్చులతో రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టేసారు. జగన్ ఉండగా అంతకు మించి అన్నట్లుగా డబ్బులను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేశారు. విశాఖలో అత్యాధునిక గెస్ట్ హౌజ్‌లు కట్టుకున్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా మందీ మార్బలంతో పాటు, భారీ కాన్వాయ్‌లతో వెళుతుంటారు. ఇలా అప్పులు కావడానికి పాలకులు తీరు కారణం. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగినా సంక్షేమ పథకాలతో వారిని నిర్వీర్యులను చేస్తున్నారు. రూపాయికే కిలో బియ్యం, ఉచిత సిలిండర్, ఉచిత కరెంట్, ఉచితంగా చీరలువంటి సంక్షేమ పథకాల అవసరమా అని ఆలోచించడం లేదు. ఉత్పాదక సాధించి, ప్రజలను స్వయం సమృద్ధి వైపు నడిపించాల్సింది పోయి అనుత్పాదక వ్యయం వైపు దేశంతో పాటు ప్రజలను మళ్లించడం ఏ తరహా అభివృద్ధి అన్నది పాలకులు చెప్పాలి. ప్రభుత్వాలు లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎందుకో ప్రజలకు జవాబు ఇవ్వాలి. బడా పారిశ్రామికవేత్తలు అప్పులు ఎగవేస్తున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారో చెప్పాలి. ఇవన్నీ సవరించుకో నంతవరకు దేశంలో అప్పులమీద ఆధారపడాల్సిందే. పాలకుల తీరు మారాలి. ప్రజలతీరూ మారాలి. కాన్వాయ్‌లలో కార్లు తగ్గించడం కాదు అని గుర్తించాలి. అప్పులుఉ చేయడం, దేశాన్ని అధోగతి పాలు చేయకుండా పాలన చేయడం అలవాటు చేసుకుంటే మంచిది.





## నదుల అనుసంధానానికి ఆధ్యుడు కె.ఎల్.రావ్

- పట్టిసీమ 5ఏళ్ళలోనే 50వేల కోట్ల సంపద సృష్టించింది.
- కె.ఎల్. రావ్ వర్ధంతి వేడుకల్లో మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి,మే18:** భారతదేశ నీటిపారుదల చరిత్రను మార్చిన హీరాకుడ్, భాక్రానంగల్, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి ప్రముఖ ఇంజనీర్ కె.ఎల్. రావు అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కొనియాడారు. సోమవారం అమరావతి సచివాలయంలో పద్మభూషణ్ డాక్టర్. కె.ఎల్ రావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్. కె.ఎల్ రావు సేవలు అందరికీ స్ఫూర్తి దాయకం, ఆదర్శనీయం అని అన్నారు.ఈ రోజు అందరం మాట్లాడుకుంటున్న నదుల అనుసంధానం గురించి, దేశంలో మొదటి సారిగా ప్రతిపాదించిన వ్యక్తి కె.ఎల్.రావు అని అన్నారు. అందుకే ఆయన మనకు ఒక స్ఫూర్తి అని మంత్రి నిమ్మల తెలిపారు. దేశంలో కరువు కాటకాలు పోవాలంటే నదుల అనుసంధానం ఒక్కటే మార్గమని, గంగా, మహానది, గోదావరి, కృష్ణా, పెన్నా, కావేరి, వంటి నదుల అనుసంధానంతోనే సాధ్యమౌతుందని ప్రగాఢంగా నమ్మిని వ్యక్తి కె.ఎల్ రావు అని అన్నారు.కె.ఎల్ రావు స్ఫూర్తిని నాడు వాజ్‌పేయ్, నేడు ప్రధాని మోధీ అందిపుచ్చుకున్నారని, ముఖ్యంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పట్టి సీమ నిర్మాణం ద్వారా గోదావరి నుండి కృష్ణాకు గోదావరి జలాలను తరలించి నదుల అనుసంధాన కార్యక్రమానికి భీజం వేశారని తెలిపారు. నాడు 1300 కోట్లతో పట్టిసీమ నిర్మిస్తే, 5ఏళ్ళలోనే 50వేల కోట్ల ఆదాయం సృష్టించిందని స్పష్టం చేశారు. భవిష్యత్ లో కూడా కె.ఎల్ రావు గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేలా, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సుభిక్షం చేసేలా చంద్రబాబు పని చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, జలవనరుల శాఖ సలహాదారులు వెంకటేశ్వరరావు, ఈఎన్సీలు నరసింహామూర్తి, వరప్రసాద్, సిఈలు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అధిక జేష్ఠం..ఆరంభం


**- శుభకార్యాలకు అనువు కాదు**



**తిరుపతి,మే18:** ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ఆరంభమయ్యింది. అధిక మాసం అంటే అనే సందేహాలు వస్తుంటాయి. ఒకే సంవత్సరంలో ఒకే పేరున్న మాసం రెండు సార్లు వస్తే మొదటిదాన్ని అధికం అని, రెండవదాన్ని నిజమాసమని, శుద్ధం అని అంటారు. హిందూ పంచాంగం చంద్రుడి గమనాన్ని అనుసరిస్తుంది, అయితే గ్రెగోరియన్ క్యాలెండర్ సూర్యుని ఆధారంగా ఉంటుంది. చాంద్రమాన సంవత్సరం సుమారు 354 రోజులు ఉండగా, సౌర సంవత్సరం 365 రోజులు ఉంటుంది. ఈ రెండు మధ్య వచ్చే వ్యత్యాసం వల్ల ప్రతి సంవత్సరం 10,11 రోజుల తేడా ఏర్పడుతుంది. ఈ తేడా ఒక నెలకు చేరినప్పుడు, సుమారు మూడు సంవత్సరాలకు ఒకసారి అదనపు నెలను జోడిస్తారు. దానినే అధిక మాసం అంటారు. ఇది కాలమానం సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మతపరంగా ఇది ఆధ్యాత్మిక సాధనకు అత్యుత్తమ సమయంగా భావించబడుతుంది. ఈ ఏడాది మే 17, ఆదివారం నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అయ్యింది. 'అసంక్రాంతి మాసో అధికమాసః' అని సనాతన ధర్మశాస్త్రంలో వివరించి ఉంది. అంటే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణించడాన్ని సంక్రమణం లేదా సంక్రాంతి అంటారు. ఏ మాసంలో అయితే సూర్యుడు ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రవేశించడో ఆ మాసాన్ని అధిక మాసమని అంటారు. పురాణ కథల ప్రకారం, ఈ అదనపు మాసాన్ని మొదట మల మాసం అని పిలిచేవారు. దానిని శుభకార్యాలకు అనుకూలంగా భావించలేదు. ఏ దేవుడు కూడా దీనికి అధిపతిగా ఉండటానికి ముందుకు రాలేదు. అప్పుడు శ్రీమహావిష్ణువు.. తన పేరు అయిన 'పురుషోత్తమ'ను దీనికి ఇచ్చాడు. అప్పటి నుండి ఇది 'పురుషోత్తమ మాసం'గా ప్రసిద్ధి చెందింది. ఈ మాసంలో విష్ణువును ఆరాధిస్తే అనేక రెట్లు పుణ్యఫలాలు లభిస్తాయని విశ్వాసం. చైత్రం నుండి ఆశ్వయుజ మాసం (మార్చి-అక్టోబర్) మధ్య కాలంలో ఏ నెలలో సూర్య సంక్రమణం (సూర్యుడు కొత్త రాశిలోకి ప్రవేశించడం) జరగదో, ఆ నెల అధిక మాసంగా పరిగణించబడుతుంది...మళ్ళీ 2029 సాధారణ నామ సంవత్సరంలో చైత్ర మాసము అధిక మాసం వస్తుంది..

## ఇమ్రాన్ పదవీచ్యుతిలో అమెరికా పాత్ర

**- సంతచలనం కలిగిస్తున్న తాజా వార్తలు**





**ఇస్లామాబాద్,మే18:** ప్రపంచ దేశాలను అల్లకల్లోలంలోకి నెట్టడం అమెరికా నిత్యం చేస్తూనే ఉంటుంది. తన పట్టును కొనసాగించేందుకు అమెరికా చేయని పనులు లేవు. దానికి సలాం అనకుంటే ఆయా దేశాలను అతలాకుతలం చేస్తుంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు ఇలా విలవిల్లాడినవే. మనదేశంలోనూ వేలుపెట్టపోయి చేతులు కాల్చుకుందని చెబుతారు. తాజాగా పాక్‌లోనూ ఇలాంటి చర్యలకు దిగినట్లు తాజా వార్తలు రుజువు చేస్తున్నారు. పాక్ ప్రధాని పదవి నుంచి ఇమ్రాన్ ఖాన్‌ను తొలగించడం వెనుక అమెరికా హస్తం ఉందని వెల్లడించే రహస్య దౌత్య సమాచారం తాజాగా లీక్ అయ్యింది. దీనికి సంబంధించిన అసలు పత్రాన్ని ఇన్వెస్టిగేటివ్ పత్రిక డ్రాప్ సైట్ ప్రచురించింది. ఇందులో వెల్లడించిన వివరాల ప్రకారం.. 2022, ఏప్రిల్‌లో ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అంతకు ముందు అమెరికాలోని పాకిస్థాన్ రాయబారి అసద్ మజీద్ ఖాన్‌తో అమెరికా హోంశాఖలోని దక్షిణ- మధ్య ఆసియా వ్యవహారాల సహాయ కార్యదర్శి డోనాల్డ్ లూ సమావేశమయ్యారు.

అందులో వారు ఇమ్రాన్‌ను పదవి నుంచి తొలగించి జైల్లో పెట్టాలని.. అప్పుడే అమెరికా-పాక్ బంధం మరింత బలపడుతుందని చర్చించుకొన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఇమ్రాన్ ఖాన్ ప్రధాని పదవి నుంచి వైదొలగడంతో షెహబాజ్ షరీఫ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం విషయంలో ఇమ్రాన్‌ఖాన్ తటస్థ వైఖరి కారణంగానే ఆయన్ను ప్రధాని పదవి నుంచి తప్పించాలని అమెరికా నిర్ణయించినట్లు పాకిస్థాన్‌లో లీకైన దౌత్య సమాచారం వెల్లడించింది. పాక్ రాయబారి, అమెరికా ప్రభుత్వాధికారుల మధ్య భేటీకి ముందు.. ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్‌లో భారీ ర్యాలీ చేపట్టారు. తనను పదవి నుంచి తొలగించడానికి స్థానిక పార్టీలు, అధికారులతో కలిసి అమెరికా కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కాగా ఆయన వ్యాఖ్యలను పాక్ ప్రభుత్వం, అమెరికా ఖండించాయి. అనంతరం తోషాఖానా కేసులో ఆయనకు జైలు శిక్ష పడింది. నాటినుంచి ఇమ్రాన్ జైల్లోనే ఉన్నారు. ఇటీవల ఆయనపై హత్యాయత్నం కూడా జరిగిందని వార్తలు వచ్చాయి. మొత్తంగా అమెరికా తీరుతో ప్రపంచ దేశాలు అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు.

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రం





తెలుగు పంచాంగం ప్రకారం మే, 12 మంగళవారం హనుమజ్జయంతి జరుపుకోనున్నాం. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు జరుగుతాయి. హనుమజ్జయంతి రోజు హనుమాన్ ఆలయాన్ని దర్శించి, పూజించడం ద్వారా అనేక శుభ ఫలితాలు పొందవచ్చునని పురాణాలు చెబుతున్నాయి. ఆంజనేయస్వామి స్వరూపాల్లో పంచముఖ స్వరూపం విశిష్టమైనది. పంచముఖ హనుమ దర్శనంతో కార్యసిద్ధి, శత్రుజయం కలుగుతాయని పండితులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రా, కర్ణాటక సరిహద్దుల్లో ప్రాచీనమైన పంచముఖ హనుమ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**పంచముఖ హనుమ అవతార విశిష్టత**

పంచముఖ హనుమంతుడిని మంగళ, శనివారాల్లో, హనుమజ్జయంతి వంటి ప్రత్యేక పర్వదినాల్లో పూజించడం చాలా విశేషం. ప్రత్యేకించి ఆలయాల్లో వెలసిన పంచముఖ హనుమంతుని దర్శనంతో మానసిక ఒత్తిడి, అశాంతి తొలగడంతో పాటు శత్రువుల నుంచి రక్షణ లభిస్తుందని విశ్వాసం. అలాంటి ఒక ప్రాచీన పంచముఖ హనుమ ఆలయ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, మంత్రాలయం**

పంచముఖ అంటే ఐదు ముఖాలు కలవాడు అని అర్థం. భారత్?లో కొన్ని చోట్ల మాత్రమే పంచముఖ హనుమాన్?కు ఆలయాలు ఉన్నాయి. వాటిలో ఒకటి ఆంధ్ర కర్ణాటక సరిహద్దులో ఉంది.

**రాఘవేంద్రునికి దర్శనమిచ్చిన పంచముఖ హనుమ**

కర్నాటకలోని రాయచూరు జిల్లాలో తుంగభద్రా నదికి ఇటువైపు మంత్రాలయం ఆంధ్రప్రదేశ్?కు చెందింది. అటువేపు గాణదాల కర్ణాటక రాష్ట్రానికి చెందింది. చుట్టూ కొండలతో అందమైన ప్రకృతి ఒడిలో దగ్గరలో తుంగభద్రా నది తీరంలో ప్రశాంత మైన వాతావరణంలో హనుమంతుడు శ్రీ రాఘవేంద్ర స్వామికి పంచముఖ అవతారంలో దర్శనమిచ్చాడని స్థల పురాణం. అందుకే ఈ ప్రాంతం పంచముఖిగా ప్రసిద్ధి చెందింది. మంత్రాలయానికి 21 కి. మీ. దూరంలో పంచముఖి అనే ఊరు ఉంది. ఇక్కడ ఉన్న పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది.

**పంచముఖ ప్రాశస్త్యం**

ఈ ఆలయంలో పంచముఖ ఆంజనేయుని విగ్రహం ఐదు ముఖాలు, పది ఆయుధాలతో భక్తులకు దర్శనమిస్తుంది. హనుమంతుడు, నరసింహుడు, గరుడుడు, వరాహుడు, హయగ్రీవుల కలిసిన స్వరూపమే పంచముఖ ఆంజనేయస్వామి స్వరూపం. రామాయణం ప్రకారం హనుమంతుడు 'మై రావణుని' సంహార సమయంలో ఈ పంచముఖ అవతారాన్ని స్వీకరించినట్లుగా కంభ రామాయణంలో వివరించి ఉంది. సృష్టిలో ఆవరించిన గాలి, నీరు, ఆకాశం, భూమి, అగ్ని అనే పంచభూతాలను తనలో ఇముద్చుకున్న ఈ ఆంజనేయ స్వామి భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్నాడు.

**ఆలయ స్థల పురాణం**

మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి తన దేశ సంచారంలో భాగంగా తుంగభద్రా నదీ తీరాన ఉన్నప్పుడు తుంగభద్రా నదికి ఆవల ఉన్న గాణదాళ, బిక్షాలయ అనే గ్రామాలను దర్శించే వారు. గాణదాళలో ఒక కొండ గుహలో శ్రీ రాఘవేంద్ర స్వామి పన్నెండు సంవత్సరాలు తపస్సు చేసారు. ఇక్కడే రాఘవేంద్రునికి హనుమంతుడు దర్శనమిచ్చినట్లుగా తెలుస్తోంది. స్వయంభువుగా రాతిపై వెలసిన ఆంజనేయ స్వామిని శ్రీ గురు రాఘవేంద్ర స్వామి కొలిచిన పంచముఖ హనుమ ఆలయంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి గుహలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ రూపంలో కాకుండా, రాతిపై వెలిసినట్లు కనిపిస్తాడు.

**ఆలయ విశేషాలు**

పంచముఖ హనుమాన్ ఆలయంలో సహజసిద్ధంగా ఏర్పడ్డ కొన్ని ఆకృతులు ఆశ్చర్యం కలిగిస్తాయి. రాతిపై స్వయంభువుగా ప్రకటితమైన హనుమ స్వరూపం అబ్బురపర ుస్తుంది. అలాగే మంచం తలగడ, విమానం, తాబేలు, పాదుకలు, ఇంకా ఎన్నో సహజసిద్ధ ఆకారాలు ఈ గుహలో దర్శనమిస్తాయి.

**పూజోత్సవాలు**

పంచముఖ హనుమ ఆలయంలో ప్రతి రోజు నిత్య పూజాదికాలు నిర్విఘ్నంగా నిర్వహిస్తుం టారు. ఈ ప్రాంతంలో శ్రీ రాఘవేంద్ర స్వామి శిష్యులైన అనంతాచార్యులు రుద్రదేవుడు, గణపతి, నాగ దేవుని విగ్రహాలను కూడా ప్రతిష్టించారు. ప్రతి మంగళవారం, శనివారం ఇక్కడ భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. అలాగే హనుమజ్జయంతి, శ్రీరామనవమి వంటి పర్వదినాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ సందర్భంగా ఇటు ఆంధ్రప్రదేశ్ నుంచి, అటు టక నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

**ఎలా చేరుకోవాలి?**

ఆంధ్రప్రదేశ్?లోని మంత్రాలయం నుంచి ప్రైవేటు వాహనాల్లో పంచముఖ హనుమ ఆలయానికి చేరుకోవచ్చు. పంచ ముఖి ఆంజనేయుని స్వరూపంలో తూర్పు దిక్కుని చూసే ఆంజనేయుడు మనోభీష్టాలు తీరుస్తాడని, దక్షిణ దిక్కు చూసే ఉగ్ర నరసింహుడు అభీష్ట సిద్ధిని, పడమర దిక్కుని చూసే గరుడుడు సకల సౌభాగ్యాన్ని, ఉత్తర దిక్కుని చూసే వరాహ స్వామి ధన ప్రాప్తిని, ఊర్ధ్వ ముఖుడైన హయగ్రీవుడు సర్వ విద్యా ప్రాప్తిని సిద్ధింపజేస్తారని ప్రతీతి.మనం కూడా ఈ హనుమజ్జయంతి రోజు పంచముఖ హనుమను దర్శించి పంచ సిద్ధులను పొందుదాం. జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు చూసే గరుడుడు సకల సౌభాగ్యాన్ని, ఉత్తర దిక్కుని చూసే వరాహ స్వామి ధన ప్రాప్తిని, ఊర్ధ్వ ముఖుడైన హయగ్రీవుడు సర్వ నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# కిచెన్‌లో "ఈ వస్తువులు" ఉంచుతున్నారా – ఆర్థిక, ఆరోగ్య సమస్యలు వస్తాయట4



ప్రతి ఒక్కరి ఇంట్లో కిచెన్ కామన్. కొద్దిమంది వంటగదిని సెపరేట్?గా ఉంచితే.. మరికొద్దిమంది ఓపెన్?గా పెడుతుంటారు. ఇక కిచెన్? ఎలా ఉన్నా అందులో ఉండే వస్తువులు అందరి ఇళ్లల్లో కామన్?గా ఉంటాయి. పప్పులు, ఆహార ధాన్యాలు, వంట పాత్రలు ఇలా ఒక్కటేమిటి ఎన్నెన్నో ఉంటాయి. అయితే, కిచెన్?లో కొన్ని వస్తువులు ఎట్టి పరిస్థితులల్లో ఉండకూడదని ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్?కుమార్? చెబుతున్నారు. వీటిని ఉంచడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. మరి, వంటగదిలో ఉండకూడని వస్తువులు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.చీపురు: కిచెన్‌లో ఉంచకూడని వస్తువుల్లో మొదటిది, ముఖ్యమైనది చీపురు అని మాచిరాజు చెబుతున్నారు. ఒకవేళ ఇది వంటింట్లో ఉంటే అన్నానికి ఇబ్బంది అవుతుందని, ఆరోగ్య సమస్యలు వస్తాయని వివరిస్తున్నారు.

**అద్దం:** అద్దం వంటగదిలో అస్సలు ఉండకూడదని సూచిస్తున్నారు. చిన్నది, పెద్దది ఏది ఉంచినా స్టవ్? వెలిగించినప్పుడు ఆ నిప్పు ప్రతిబింభం అద్దంలో కనిపిస్తే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని చెబుతున్నారు.

**మెడిసిన్**: చాలా మంది చేసే తప్పు వంటగదిలో ట్యాబ్లెట్లు పెట్టడం. వేసుకోవడానికి సులభంగా ఉంటుందని చాలా మంది ఇక్కడ పెడుతుంటారు. కానీ ఇలా చేయడం వల్ల క్రమక్రమంగా ఆరోగ్యం క్షీణిస్తుందని వివరిస్తున్నారు.

**పగిలిన పాత్రలు:** వంటగదిలో ఎప్పుడూ విరిగిన, పగిలిన, చిల్లుల్లు, సొట్టలు, తుప్పు పట్టిన పాత్రలు ఉంచకూడదని చెబుతున్నారు. ఇవి ఉండటం వల్ల అన్నపూర్ణా దేవి అనుగ్రహం తగ్గుతుందని.. ఇంటి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారుతుందని, అప్పులు పెరుగుతాయంటున్నారు.

ముందు రోజు చేసిన పదార్థాలు: వంటగదిలో ముందు రోజు చేసిన వంటలు ఎక్కువ సేపు ఉండకూడదట. ఇలా ఉంచితే లక్ష్మీ కటాక్షం తగ్గుతుందని చెబుతున్నారు.ఇవి ఎప్పుడూ నిండుగానే ఉండాలి: వంటగదిలో ఎప్పుడూ బియ్యం, ఉప్పు, పసుపు, గోధుమపిండి, నూనె ఉండేలా చూసుకోవాలంటున్నారు. అంటే ఇవి అయిపోయేలోపు నింపుకోవాలంటున్నారు.

**పేపర్లు: చెత్త,** పాత వార్తాపత్రికలను వంటగదిలో నిల్వలేకుండా చూసుకోవాలం టున్నారు. అదే విధంగా.. ఇనుము లేదా ఉక్కు పాత్రలు, డబ్బాలలో ఉప్పును స్టోర్ చేయకుండా జాగ్రత్త పడాలంటున్నారు. ఉప్పును ఎప్పుడూ గాజు పాత్రలో లేదా మట్టి పాత్రలో స్టోర్ చేసుకోవాలని ఇది ఆర్థిక సమస్యలను దూరం చేస్తుందని చెబుతున్నారు.ఖాళీ డబ్బాలు: కిచెన్?లో ఖాళీ డబ్బాలు ఉండకుండా చూసుకోవాలంటున్నారు. ఒకవేళ ఉంటే.. వాటిని ఈశాన్యం, తూర్పు లేదా ఉత్తర దిశల్లో నిల్వ చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.పైన వాటితోపాటు వంటగదిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. రోజూ రాత్రి పడుకునే ముందు కిచెన్?లో తిన్న పాత్రలు పేరుకుపోకుండా శుభ్రంగా ఉండేలా చూసుకోవాలంటున్నారు. డస్ట్‌బిన్‌లను క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా చూసుకోవాలట. అలాగే చెత్త డబ్బా ఎల్లప్పుడూ మూతతో కప్పి ఉండేలా జాగ్రత్తపడాలం టున్నారు.చీశేవ: పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనిం చాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# పాలకూరతో అందమైన చర్మం, పొడవైన జుట్టు – నిపుణులు ఏం చెప్తున్నారంటే!



అందమైన చర్మం, నల్లటి ఒత్తయిన, మెరిసే జుట్టు కావాలని చాలామంది కోరుకుంటారు. కానీ, ఈ రోజుల్లో సరైన ఆహారం తినకపోవడం, ఇతర సమస్యల కారణంగా జుట్టు విపరీతంగా రాలిపోవడం, పల్చబడటం కామన్ అయిపోయింది. ముఖ్యంగా, ఒత్తిడి, అనారోగ్యకరమైన జీవనశైలి, కాలుష్యం, పోషకాహార లోపం కూడా జుట్టు రాలడానికి ప్రధాన కారణమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మిగిలిన ఆకుకూరలతో పోలిస్తే పాలకూర అందమైన చర్మం, శిరోజాలకి ఎక్కువ మేలు చేస్తుందంటున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

మెరిసే చర్మం కోసం : పాలకూరలో విటమిన్ ఎ, సి, ఇ పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడంతో పాటు చర్మ కణాలకు పోషణను అందించడంలో సహాయపడతాయి. ఈ పోషకాలు చర్మం తాజాగా, శక్తివంతంగా, సహజమైన కాంతితో మెరిసేలా చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

మొటిమల నివారణ : పాలకూరలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు శరీరం నుంచి విషపూరిత పదార్థాలను తొలగించడంలో సహాయపడతాయంటున్నారు నిపుణులు. దీనివల్ల మొటిమలు తగ్గుముఖం పడతాయట. ఇది చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేయడానికి కూడా సహాయపడుతుంది.వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది : పాలకూరలో లూటిన్, బీటా–కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్?తో పోరాడుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ముడతలు, సన్నని గీతలు, వయస్సు వల్ల వచ్చే మచ్చలను తగ్గించి, చర్మం యవ్వనంగా ఉండేలా చేస్తుందట.పిల్లలకు డబ్బు గురించి చెబుతున్నారా? – చిన్నప్పుడే అవగాహన కల్పించాలంటున్న నిపుణులు!

సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షిస్తుంది : పాలకూరలోని విటమిన్లు, ఫైటోన్యూట్రియెంట్స్ చర్మాన్ని హానికరమైన అతినీలలోహిత కిరణాలు, పర్యవరణ నష్టం నుంచి రక్షించడంలో సహాయపడతాయట.చర్మాన్ని తేమగా ఉంచుతుంది : పాలకూరలో నీటిశాతం హైడ్రేటెడ్?గా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుందంటున్నారు నిపుణులు. తగినంత నీరు ఉండటం వల్ల చర్మం పొడిబారడం తగ్గుతుందని చెబుతున్నారు.

చర్మం త్వరగా కోలుకోవడానికి : పాలకూరలోని విటమిన్ సి అనేది కొల్లాజెన్ ఉత్పత్తికి మద్ధతు ఇస్తుంది. ఇది దెబ్బతిన్న చర్మ కణజాలాలను పునరుద్ధరించడానికి, గాయాలు త్వరగా మానడానికి సహాయపడుతుంది.

ఎదదడానికి తోడ్పడుతుంది. ఇందులోని ఎ, సి, ఇ వంటి విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, ఫోలేట్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు ఆరోగ్యకరమైన చర్మాన్ని కాపాడుకోవడంలో, జుట్టు పెరుగుదలకు ప్రోత్సహించడంలో సహాయపడతాయంటున్నారు నిపుణులు. అలాగే, ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సికరణ ఒత్తిడి నుంచి శరీరాన్ని రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుందట.జుట్టు ఆరోగ్యంగా : కొలాజిన్, కెరాటిన్ ఈ రెండూ జుట్టు ఎదగడానికి చాలా అవసరం. సి, బి విటమిన్లు పుష్కలంగా ఉండే పాలకూర ఈ రెండింటినీ సమృద్ధిగా అందించి రాలిన జుట్టు రావడానికీ, వేగంగా పెరగడానికి సాయం చేస్తుందంటు న్నారు నిపుణులు. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు మాడు ఆరోగ్యంగా ఉండటానికి సహకరిస్తాయని చెబుతున్నారు.

జుట్టు పెరుగుదలకు : పాలకూరలో ఐరన్, ఫోలేట్, విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉన్నాయి. ఇవి తల భాగంలో రక్త ప్రసరణను మెరుగుపరిచి జుట్టు తోడ్పడతాయంటున్నారు నిపుణులు.జుట్టు రాలడాన్ని నివారిస్తుంది : ఐరన్ లోపం అనేది జుట్టు రాలడానికి ప్రధాన కారణాలలో ఒకటి. పాలకూర శరీరంలో ఐరన్ స్థాయిలను పెంచి, జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

జుట్టుకు మెరుపును ఇస్తుంది : పాలకూరలోని పోషకాలు జుట్టును లోపం నుంచి పోషించి, జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. దీనివల్ల జుట్టు మృదువుగా, మెరుస్తూ కనిపిస్తుంది.

పాలకూరలో సమృద్ధిగా ఉండే ఐరన్ వెంట్రుక మొదళ్లకు ఆక్సిజన్ అందించి అవి రాలకుండా చూస్తుంది.చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# భారత్‌లో 'నార్టన్ అట్లాస్' ఉత్పత్తి షురూ- లాంచ్ ఎప్పుడంటే?



బ్రిటిష్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ తన మిడ్–సైజ్ అడ్వెంచర్ టూరింగ్ మోటార్‌సైకిల్ "నార్టన్ అట్లాస్"ను భారత మార్కెట్లోకి తీసుకురానుంది. కంపెనీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ బైక్‌ను మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం కింద పూర్తిగా దేశీయంగానే తయారు చేయనున్నారు.భార త్‌లో నార్టన్ బ్రాండ్ 2026 రెండో అర్ధభాగంలో ఎంట్రీ ఇవ్వనుందని సమాచారం. దీనితో పాటు "నార్టన్ అట్లాస్", "నార్టన్ అట్లాస్ +ు"తోపాటు "నార్టన్ మ్యాంక్స్ =" ఫ్లాగ్‌షిప్ సూపర్‌బైక్?ను కూడా పరిచయం చేసే అవకాశం ఉంది. కంపెనీ ఇంకా "అట్లాస్" పూర్తి స్పెసిఫికేషన్లను అధికారికంగా ప్రకటించలేదు. అయితే, ఇది సుమారు 68--70 ఎష్ట్రజూ పవర్? ఉత్పత్తి చేయగల 585ఏఏ ప్యారలల్–ట్విన్ ఇంజిన్?తో వస్తుందని పలు నివేదికలు సూచిస్తున్నాయి 2020లో "ుఏూ మోటార్ కంపెనీ", "నార్టన్ మోటార్?సైకిల్ కంపెనీ"ని కొనుగోలు చేసింది. దీంతో భారత్‌లో నార్టన్ బైక్‌ల తయారీకి మార్గం సుగమమైంది. తాజాగా ఒక మీడియా నివేదిక ప్రకారం, స్పెయిన్‌లో జరిగిన "నార్టన్ మ్యాంక్స్ =" ప్రెస్ రైడ్‌లో ుఏూ సంస్థ "నార్టన్ అట్లాస్" మోడల్‌ను పూర్తిగా హోసూర్ ప్లాంట్‌ల ోనే తయారు చేయనున్నట్లు ధృవీకరించిందిటు చేయగల సస్పెన్షన్, వివిధ రైడ్ మోడ్‌లు ఉంటాయని అంచనా. నార్టన్ ఫ్లాగ్‌షిప్ సూపర్‌బైక్ "మ్యాంక్స్ =" తరహాలోనే "అట్లాస్"లో కూడా 6–యాక్సిస్ ×వీఖ ఉండొచ్చు. ఈ ×వీఖ కారణంగా కార్నరింగ్ ాబీూ, కార్నరింగ్ ట్రాక్షన్ కంట్రోల్, స్లైడ్ కంట్రోల్, వీలీ కంట్రోల్, కార్నరింగ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లు అందుబాటులోకి వస్తాయి.హోసూర్‌లో తయారవుతున్న నార్టన్ అట్లాస్ బైక్‌లను వాటి వాణిజ్యపరమైన విడుదలకు ముందుగా భారత రోడ్లపై టెస్టింగ్ చేస్తున్నట్లు ుఏూ మోటార్ ధృవీకరించింది. భారతదేశంలో నార్టన్ అట్లాస్ ధర సుమారు ?6--6.5 లక్షలు (ఎక్స్–షోరూమ్) ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.సాధ్యాసాధ్యాలను బట్టి, నార్టన్ అట్లాస్ తయారీని తర్వాత ఇతర దేశాల్లో కూడా చేపట్టే అవకాశం ఉంది. దీనికోసం ుఏూ మోటార్ కంపెనీకి చెందిన విదేశీ తయారీ కేంద్రాలను ఉపయోగించనున్నారు. భారత్ వెలుపల ుఏూకు రెండు ప్రధాన తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఒకటి ఇండోనేషియాలోని . దీంతో భారత్‌లో విడుదలయ్యే మొదటి నార్టన్ మోడల్ ఇదే కానుంది.భారత్‌లో "నార్టన్ అట్లాస్?"ను "దీవీఔ ఫీ 450 +ూ" మాదిరిగానే ఒక ప్రత్యేక అసెంబ్లీ లైన్‌లో తయారు చేయనున్నారు. ఈ "నార్టన్ అట్లాస్?" రెండు వేరియంట్లలో మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. వీటిలో కాస్ట్ అలాయ్ వీల్స్‌తో కూడిన +ు వెర్షన్ ఒకటి.నార్టన్ అట్లాస్ ఫీచర్లు: కొత్త నార్టన్ అట్లాస్ అనేక ప్రీమియం ఫీచర్లతో వస్తుందని భావిస్తున్నారు. ఇందులో 8–అంగుళాల ల డిస్‌ప్లే, కీ–లెస్ ఇగ్నిషన్, సర్దుబాటు చేయగల సస్పెన్షన్, వివిధ రైడ్ మోడ్‌లు ఉంటాయని అంచనా. నార్టన్ ఫ్లాగ్‌షిప్ సూపర్‌బైక్ "మ్యాంక్స్ =" తరహాలోనే "అట్లాస్"లో కూడా 6–యాక్సిస్ ×వీఖ ఉండొచ్చు. ఈ ×వీఖ కారణంగా కార్నరింగ్ ాబీూ, కార్నరింగ్ ట్రాక్షన్ కంట్రోల్, స్లైడ్ కంట్రోల్, వీలీ కంట్రోల్, కార్నరింగ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి అధునాతన భద్రతా ఫీచర్లు అందుబాటులోకి వస్తాయి.హోసూర్‌లో తయారవుతున్న నార్టన్ అట్లాస్ బైక్‌లను వాటి వాణిజ్యపరమైన విడుదలకు ముందుగా భారత రోడ్లపై టెస్టింగ్ చేస్తున్నట్లు ుఏూ మోటార్ ధృవీకరించింది. భారతదేశంలో నార్టన్ అట్లాస్ ధర సుమారు ?6--6.5 లక్షలు (ఎక్స్–షోరూమ్) ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.సాధ్యాసాధ్యాలను బట్టి, నార్టన్ అట్లాస్ తయారీని తర్వాత ఇతర దేశాల్లో కూడా చేపట్టే అవకాశం ఉంది. దీనికోసం ుఏూ మోటార్ కంపెనీకి చెందిన విదేశీ తయారీ కేంద్రాలను ఉపయోగించనున్నారు. భారత్ వెలుపల ుఏూకు రెండు ప్రధాన తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఒకటి ఇండోనేషియాలోని కరవాంగ్‌లో, రెండోది ఖఖలోని వెస్ట్ మిడ్‌లాండ్స్‌లో ఉన్న సోలిహల్‌లో ఉంది. సోలిహల్ కేంద్రం నార్టన్ మోటార్‌సైకిల్స్‌కు గ్లోబల్ డిజైన్, రీసెర్చ్, ప్రొడక్షన్ హబ్‌గా ఉంది.

# ఇప్పటికీ పంజాబ్ కింగ్స్‌కి ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు.. కాకపోతే ఇలానే జరగాలి!

ఐపీఎల్ 2026లో మొదటి ఏడు మ్యాచ్‌లలో ఓటమి ఎరుగని పంజాబ్ కింగ్స్.. ఆ తర్వాత వరుసగా ఆరు మ్యాచ్‌లలో ఘోర ఓటమి పాలయింది. పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌లో లక్నోపై విజయం సాధించినా 15 పాయింట్లే వస్తాయి. అయినప్పటికీ పంజాబ్ కింగ్స్‌కి ప్లే ఆఫ్స్‌కి వెళ్లే ఛాన్స్ ఉంది. ఆఖరి మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ 13 పాయింట్లతోనూ ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టొచ్చు. కానీ, దానికి మిగతా జట్లు కూడా ఓడిపోవాల్సి ఉంది. అది ఎలాగో ఒకసారి వార్తలోకి వెళ్తే తెలుస్తుంది.ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ పతనం ఎవ్వరూ ఊహించనది. మొదటి ఏడు మ్యాచ్‌లలో ఒక్క ఓటమి కూడా చూడని పంజాబ్.. ఆ తర్వాత వరుసగా ఆరు మ్యాచ్‌లలో దారుణ ఓటమిపాలయింది. బౌలర్లతో పాటు కీలక సమయంలో బ్యాటర్లూ విఫలమై చివరికి ఫైనల్ రేసులో నిలుస్తుందనుకున్న పంజాబ్‌ను ఇప్పుడు ప్లే ఆఫ్స్‌కి కూడా కష్టం చేశారు. వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడినా పంజాబ్ కింగ్స్‌కి ఇప్పటికీ ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు ఉన్నాయి.ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ నాలుగో స్థానంలో కొనసాగుతోంది. 13 మ్యాచ్‌లలో ఆరు గెలిచిన పంజాబ్ మొత్తం 13 పాయింట్లు, ం0.227 నెట్ రన్‌రేట్‌తో కొనసాగుతోంది. వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడినా పంజాబ్ నెట్ రన్‌రేట్ మాత్రం పాజిటివ్‌గానే ఉండటం విశేషం. ఇక ఈ సీజన్ లీగ్ స్టేజ్‌లో పంజాబ్ ఆడాల్సింది కేవలం ఒకే ఒక్క మ్యాచ్ మాత్రమే. పంజాబ్ కింగ్స్ లీగ్ స్టేజ్‌లో తన చివరి మ్యాచ్‌ను లక్నో సూపర్ జెయింట్స్ మీద ఆడనుంది. అదీ లక్నో హోం గ్రౌండ్ ఇకానా స్టేడియంలో. ఇదే స్టేడియంలో లక్నో జట్టు సీఎస్కేను చిత్తుచిత్తుగా ఓడించింది.పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌లో లక్నోపై విజయం సాధిస్తే 15



పాయింట్లు వస్తాయి. ప్లే ఆఫ్స్‌కి అర్హత సాధించాలంటే మినిమం 16 పాయింట్లు కావాలి. అయినప్పటికీ పంజాబ్‌కి అవకాశం ఉంటుంది. ఎలా అంటే సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్‌లో జట్టులో ఏదో ఒకటి మాత్రమే 16 పాయింట్లు సాధించాలి. దాంతో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తన మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఒకే మ్యాచ్ గెలవాలి. ఒకవేళ రెండు మ్యాచ్‌లు గెలిచి పంజాబ్‌తో సమానంగా 15 పాయింట్లు తెచ్చుకున్నా నెట్ రన్‌రేట్ తక్కువగా ఉండాలి. ఇలాంటి సందర్భంలో మాత్రమే పంజాబ్ ప్లే ఆఫ్స్‌కు వెళ్తుంది.ఒకవేళ పంజాబ్ తన చివరి మ్యాచ్‌లో లక్నో చేతిలో ఓడిపోయి 13 పాయింట్లతో మిగిలినా అవకాశం ఉంటుంది. ఎలా అంటే లక్నో, ముంబై రెండు జట్లు రాజస్థాన్ రాయల్స్‌ని ఓడించాలి. అదే సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ జట్లు చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించాలి. ఇక చివరగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఢిల్లీపై విజయం సాధించాలి, ముంబైపై ఓడిపోవాలి. అదే సమయంలో పంజాబ్ కింగ్స్ కంటే నెట్ రన్‌రేట్ తక్కువగా ఉండాలి.ఇలాంటి సందర్భాల్లో తప్ప పంజాబ్‌కు ప్లే ఆఫ్స్‌కు వెళ్లే అవకాశం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పంజాబ్ తన చివరి మ్యాచ్‌లో విజయం సాధించి, మిగతా లేదు.

## ఇది బ్యాటర్ల సీజన్ గురూ.. ఐపీఎల్ హిస్టరీలోనే ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్..!

మార్చి 28న ప్రారంభమైన ఐపీఎల్ 2026 సీజన్ సరికొత్త పరుగుల సునామీ సృష్టిస్తోంది. ఈ సీజన్ 62వ మ్యాచ్ పూర్తి అయ్యే సమయానికే టోర్నమెంట్‌లో ఏకంగా 55 సార్లు 200, ఆ పైచిలుకు స్కోర్లు నమోదై సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. తద్వారా ఐపీఎల్ 2025 సీజన్‌లో నమోదైన 52 సార్ల రికార్డును ఈ ఎడిషన్ అధిగమించింది. ఈ 19వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ జట్లు అత్యధికంగా చెరో 8 సార్లు 200ం స్కోర్లు సాధించి లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాయి.మార్చి 28న ప్రారంభమైన ఐపీఎల్ 2026 సీజన్ ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ఏడాది ముఖ్యంగా బ్యాటర్ల ఆధిపత్యం కనబడుతోంది. దీంతో చాలా మ్యాచులు హైస్కోరింగ్ మజాను అందిస్తున్నాయి. గతంలో 180 రన్స్ కొడితే భారీ స్కోరుగా కనిపించేది.. కానీ ఈసారి అలా లేదు. 200 రన్స్ కొట్టినా గెలుస్తామనే నమ్మకం లేదు. దీంతో చాలా జట్లు ఫస్ట్ బ్యాటింగ్ చేసినా.. 200 రన్స్ కొట్టడమే లక్ష్యంగా ధాటిగా ఆడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఐపీఎల్



సీజన్ ఓ అరుదైన రికార్డును క్రియేట్ చేసింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 62 మ్యాచులు జరిగాయి. ఇందులో ఏకంగా 55 సార్లు 200, ఆ పైచిలుకు స్కోర్లు నమోదు అయ్యాయి. ఇందులో అత్యధికంగా పంజాబ్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ ఎనిమిదేసి సార్లు ఈ ఫీట్ సాధించాయి. దీంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక సార్లు 200ం రన్స్ నమోదైన సీజన్‌లో 19వ ఎడిషన్ రికార్డు క్రియేట్ చేసింది.
ఐపీఎల్ 2026లో అత్యధికంగా సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్ జట్లు.. 8 సార్ల చొప్పున 200ం రన్స్ స్కోరు చేశాయి. జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. అత్యల్పంగా కేకేఆర్.. రెండు సార్లు ఈ ఫీట్ సాధించింది.

## ఆఖరి వారం దినదిన గండమే.. ఏ జట్టుకు ఎంత ఛాన్స్ ఉందంటే..?

ఐపీఎల్ 2026 ప్లే ఆఫ్స్ సినారియో ఆసక్తికరంగా సాగుతోంది. లీగ్ స్టేజ్‌కి చివరి వారం కావడంతో ప్రతీ జట్టూ ప్లే ఆఫ్స్ బరిలో నిలిచేందుకే ఆడుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒక్కటే ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అవడం విశేషం. టాప్ 4లోని గుజరాత్, సన్‌రైజర్స్, పంజాబ్ కింగ్స్ ఇంకా ప్లే ఆఫ్స్ కోసం పోరాడాల్సిన పరిస్థితి. చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ కూడా టాప్ 4 కోసం పోరాడుతున్నాయి.ఐపీఎల్ 2026 లీగ్ మ్యాచ్‌లు ఇక వారం రోజుల్లో ముగియనున్నాయి. ఆఖరి వారం ప్లే ఆఫ్స్ సినారియో చాలా ఆసక్తికరంగా మారనుంది. ఒక్క ఆర్సీబీ మినహా మిగతా ఏ జట్టు కూడా ఇంకా క్వాలిఫై కాలేదు. గుజరాత్ టైటాన్స్ మాత్రం 16 పాయింట్లు సాధించినా, ఇంకా క్వాలిఫై కోసం ఎదురుచూస్తూనే ఉంది. ఇలాంటి సమయంలో ముంబై, లక్నో మినహా మిగతా జట్లకి ఎంత ఛాన్స్ ఉందో ఓ సారి చూద్దాం.
రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 18



పాయింట్లతో క్వాలిఫై అయ్యి ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్సీబీ తన ఆఖరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్‌పై ఓడిపోయినా టాప్ 2లో నిలిచి క్వాలిఫైయర్ 1లో కచ్చితంగా ఆడే అవకాశం ఉంది.గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం 13 మ్యాచ్‌లలో 16 పాయింట్లతో కొనసాగుతోంది. లీగ్ స్టేజ్‌ని టాప్ 2లో ముగించాలంటే గుజరాత్ టైటాన్స్‌కు ఇంకొక్క మ్యాచ్ గెలిస్తే చాలు. ఆఖరి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్‌తో అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది. ఒకవేళ ఈ మ్యాచలో గుజరాత్ ఓడిపోయినా ప్లే ఆఫ్స్ ప్లేస్‌కి ఏమాత్రం ఢోకా అయితే లేదు.సన్‌రైజర్స్ 14 పాయింట్లతో ఉంది.

## ‘ప్లే ఆఫ్స్ చేరే అర్హత మాకు లేదు’: రియాన్ పరాగ్ సంచలన కామెంట్స్..!

ఐపీఎల్ 2026లో ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే గెలవాల్సిన మ్యాచులో ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో రాజస్థాన్ రాయల్స్ పరాజయం పాలైంది. సీజన్ ఆరంభంలో వరుసగా 4 మ్యాచ్‌లు గెలిచిన ఈ జట్టు, ఇప్పుడు హ్యాట్రిక్ ఓటములతో పాయింట్ల పట్టికలో ఆరో స్థానానికి పడిపోయింది. ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన రాజస్థాన్ కెప్టెన్ పరాగ్.. తమ పేలవ ఫీల్డింగ్, బ్యాటింగ్ వైఫల్యాలపై అసహనం వ్యక్తం చేశాడు. ఇలాంటి ఆటతీరు ఉంటే అసలు టాప్-4 కోసం పోటీ పడే అర్హత కూడా తమకు లేదంటూ కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.ఐపీఎల్ 2026లో ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓడిపోయిన రాజస్థాన్



రాయల్స్.. ప్లే ఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ సీజన్‌లో తొలి నాలుగు మ్యాచులలో గెలిచి.. ప్లే ఆఫ్స్ రేసులో దూసుకొచ్చిన ఆ జట్టు ప్రస్తుతం తడబడుతోంది. హ్యాట్రిక్ ఓటములు చవిచూసి.. పాయింట్స్ టేబుల్‌లో ఆరో స్థానానికి పడిపోయింది. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఆ జట్టు గెలిస్తే.. టాప్-4లోకి వెళ్లేది. కానీ ఓటమి కారణంగా ఆరో ప్లేసుకు పడిపోయింది. ఈ నేపథ్యంలో మ్యాచ్ తర్వాత మాట్లాడిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ .. తమ ప్రదర్శన పట్ల అసహనం వ్యక్తం చేశాడు.“ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమి మమ్మల్ని తీవ్ర నిరుత్సాహానికి గురి చేసింది. ఐపీఎల్ టైటిల్ గెలవాలంటే.. ఇలాంటి ప్రదర్శన సరిపోదు. మేం ఆడిన దానికంటే చాలా మెరుగ్గా ఆడాల్సి ఉంటుంది. అప్పుడు ట్రోఫీ గెలవడం సాధ్యం అవుతుంది. ఈ ఫలితం పట్ల నిరాశ చెందాం. నిజానికి మాది మెరుగైన జట్టే. కానీ గత 5 మ్యాచులలో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాం. ఈ మ్యాచులో కనీసం 220 రన్స్ అయినా చేయాల్సింది. మా ఫీల్డింగ్ కూడా పేలవంగా ఉంది. ఇలాంటి ప్రదర్శనే చేస్తే.. మాకు టాప్-4 కోసం పోటీ పడేందుకు కూడా మాకు అర్హత లేనట్లే” అని రియాన్ పరాగ్.. అసహనం వ్యక్తం చేశాడు.ఈ మ్యాచ్ తర్వాత హెడ్ కోచ్ కుమార సంగక్కర కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. కెప్టెన్ రియాన్ పరాగ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సైతం వెలుగులోకి వచ్చాయి. మరో రెండు మ్యాచులు మిగిలి ఉన్నప్పటికీ తమకు ప్లే ఆఫ్స్ చేరే అర్హత లేదంటూ.. పరాగ్ కామెంట్స్ చేయడం జట్టు పరిస్థితిని తెలియజేస్తోంది.
డీసీతో మ్యాచులో 14 ఓవర్లు పూర్తయ్యే సరికి రాజస్థాన్ రాయల్స్.. 160/2 తో ఉంది. దీంతో ఈజీగా 220-240 రన్స్ సాధించేలా కనిపించింది. కానీ ఆ తర్వాత అనూహ్యంగా తడబడి.. 193/8కే పరిమితమైంది.

## జూఖిపై సన్‌రైజర్స్ గెలిస్తే, ప్లే ఆఫ్స్‌లోకి రెండు జట్లు.. గుజరాత్‌కు బంపరాఫర్!

ఐపీఎల్‌లో ఈ రోజు చెన్నై సూపర్ కింగ్స్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య రసవత్తర మ్యాచ్ జరగనుంది. చెపాక్ వేదికగా జరిగే ఈ మ్యాచ్ ఫలితం ఆధారంగానే ఏ జట్లు ప్లే ఆఫ్స్‌కు వెళ్తాయి.. ఏ జట్లు ఇంటిబాట పడతాయి అనేది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధిస్తే ఎస్ఆర్‌హెచ్‌తో పాటు గుజరాత్ టైటాన్స్ కూడా ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై కానున్నాయి. ఓడిపోతే ఆర్సీబీ క్వాలిఫైయర్ 1లో ఆడనుంది.ఐపీఎల్ లీగ్ మ్యాచ్‌లకు ఇక వారం రోజులే మిగిలుంది. ఈ వారం రోజులూ ప్రతీ మ్యాచ్ ఫైనల్‌లాగే సాగుతుంది. గుజరాత్ మొదలు కోల్‌కతా వరకూ అన్ని జట్లు ప్లే ఆఫ్స్ వైపే అడుగులు వేస్తున్నాయి. దాంతో ఏ ఒక్క మ్యాచ్ ఓడిపోయినా ప్లే ఆఫ్స్ ఛాన్స్ మిస్సయినట్టే. ఇలాంటి పరిస్థితుల్లో చెపాక్ వేదికగా సాగనున్న చెన్నై సూపర్ కింగ్స్ - సన్‌రైజర్స్ హైదరాబాద్ వైపే అందరి కళ్లు ఉన్నాయి.ఐపీఎల్ 2026లో భాగంగా 63వ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ -



సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడుతున్నాయి. చెపాక్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ వేదికగా వీక్షించొచ్చు.ఈ మ్యాచ్ ఫలితంపై ప్లే ఆఫ్స్ బెర్తులు కన్ఫార్మ్ కానున్నాయి. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ప్లే ఆఫ్స్‌కి క్వాలిఫై సాధించగా.. మిగతా జట్లు కూడా ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి సమయంలో చెపాక్ మ్యాచ్ ఫలితంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చెపాక్ వేదికగా జరగనున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయం సాధిస్తే ఎస్ఆర్‌హెచ్‌తో పాటు గుజరాత్ టైటాన్స్ కూడా ప్లే ఆఫ్స్‌లో తమ బెర్తులు కన్ఫార్మ్ చేసుకోనున్నాయి. ఒకవేళ సన్‌రైజర్స్ ఓడిపోతే చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం కావడంతో పాటు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్వాలిఫైయర్ 1కి అర్హత సాధిస్తుంది.ప్రస్తుతం పాయింట్ల పట్టికను పరిశీలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 12 మ్యాచ్‌లలో 7 గెలిచి 14 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ 13 మ్యాచ్‌లలో 8 గెలిచి 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ 12 మ్యాచ్‌లలో 6 గెలిచి 12 పాయింట్లతో కొనసాగుతోంది. దాంతో ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ విజయం సాధిస్తే 16 పాయింట్లు సాధిస్తుంది. దాంతో సన్‌రైజర్స్, గుజరాత్ 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్ బెర్తులు కన్ఫార్మ్ చేసుకోనున్నాయి.
ఎందుకంటే సన్‌రైజర్స్‌పై ఓడిపోతే సీఎస్కే ఆల్‌మోస్ట్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్నట్టే కాబట్టి. నాలుగో స్థానం కోసం పంజాబ్, రాజస్థాన్ మధ్యే పోటీ ఏర్పడే అవకాశం ఉంటుంది.

## అభిషేక్ శర్మ అరుదైన రికార్డును బ్రేక్ చేసిన బుడ్డోడు..

రాజస్థాన్ రాయల్స్ యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో సరికొత్త మైలు రాయిని అందుకున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సిక్సర్ బాదడం ద్వారా ఒకే ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారతీయ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ సీజన్‌లో వైభవ్ సిక్సర్ల సంఖ్య 43కు చేరింది. తద్వారా 2024లో సన్‌రైజర్స్ ప్లేయర్ అభిషేక్ శర్మ (42 సిక్సర్లు) పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లను వైభవ్ వెనక్కి నెట్టాడు.
యంగ్ సెన్సేషన్, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026లో అరుదైన రికార్డు సాధించాడు. ఇప్పటికే తన పేరిట ఎన్నో రికార్డులు లిఖించుకున్న ఈ యంగ్ డైనమేట్.. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచులో ఓ అరుదైన రికార్డు తన ఖాతాలో వేసుకున్నాడు. ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ 2026లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచులో అతడు ఈ ఫీట్ సాధించాడు.ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచులో సిక్స్ కొట్టడం ద్వారా.. ఈ సీజన్‌లో తన సిక్సర్ల సంఖ్యను 43కు పెంచుకున్నాడు వైభవ్. దీంతో అభిషేక్ శర్మను అధిగమించాడు. ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఇండియన్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ రికార్డు సన్ రైజర్స్ స్టార్ అభిషేక్ శర్మ పేరిట ఉండేది. అతడు 2024



సీజన్‌లో 42 సిక్సర్లు బాదాడు. తాజాగా ఆ రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు. మొత్తంగా శ్రేయస్ అయ్యర్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్‌లను సైతం తన సిక్సర్లతో వెనక్కినెట్టాడు.38 - సూర్యకుమార్ యాదవ్ (2025)అంతేకాకుండా ఈ ఐపీఎల్ సీజన్‌లో మరో రికార్డు బ్రేక్ చేశాడు వైభవ్. డీసీతో మ్యాచులో అతడు తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. ఈ సీజన్‌లో అతడు ఇలాంటి ప్రదర్శన చేయడం ఇది మూడోసారి. మొత్తంగా ఈ ఫీట్ సాధించిన మూడో ప్లేయర్‌గాను సూర్యవంశీ నిలిచాడు. 2023లో షారుఖ్‌ఖాన్ పంజాబ్ కింగ్స్ తరఫున.. 2025లో సునీల్ నరైన్ కేకేఆర్ తరఫున.. 2026లో దేవ్‌దత్ పడిక్కల్ ఆర్సీబీ తరఫున ఇలాంటి రికార్డే నమోదు చేశారు. ఈ సీజన్‌లో వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 12 మ్యాచులలో 482 పరుగులు స్కోరు చేశాడు. ఇందులో 430 పరుగులు కేవలం సిక్సర్లు, ఫోర్ల ద్వారానే వచ్చాయి. ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఢిల్లీ క్యాపిటల్స్ 5 వికెట్ల తేడాతో రాజస్థాన్‌ను ఓడించింది.

## కోపంతో ఊగిపోయిన ప్రీతి జింటా.. చేతులు కట్టుకుని నిలబడ్డ శ్రేయస్..!



ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో ఓడిపోవడంతో పంజాబ్ వరుసగా ఆరో పరాజయాన్ని (డబుల్ హ్యాట్రిక్) మూటగట్టుకుంది. సీజన్ తొలి భాగంలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని పంజాబ్.. ఇప్పుడు ప్లే ఆఫ్స్ చేరడమే కష్టంగా మార్చుకుంది. ఈ మ్యాచ్ అనంతరం ఓనర్ ప్రీతి జింటా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో సీరియస్‌గా చర్చిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ వరుసగా ఆరో ఓటమి చవిచూసింది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచులో ఆ జట్టు 23 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. నిజానికి సీజన్ అర్ధభాగం ముగిసే సరికి ఒక్క మ్యాచులోనూ ఓడిపోని పంజాబ్.. ఇపుడు ఇలాంటి పరిస్థితుల్లో ఉంటుందని ఎవరూ ఊహించి ఉండరు. తొలుత పంజాబ్‌తో మ్యాచ్ అంటే ప్రత్యర్థులకు భయం పుట్టించిన ఈజట్టు.. ఇప్పుడు మాత్రం విజయం కోసం పోరాడుతోంది.ఆర్సీబీతో మ్యాచ్ తర్వాత స్టేడియంలో పంజాబ్ కింగ్స్ సహయజమాని ప్రీతి జింటా , కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇందులో ప్రీతి జింటా ఏదో మాట్లాడుతుండగా.. శ్రేయస్ అయ్యర్ చేతులు కట్టుకుని నిలబడ్డట్లు కనిపించింది. ఇదే సమయంలో హెడ్ కోచ్ రికీ పాంటింగ్.. డగౌట్‌లో ఒంటరిగా కూర్చున్నాడు. డబుల్ హ్యాట్రిక్ ఓటముల తర్వాత అతడు తీవ్ర నిరాశలో కనిపించాడు.

## చెపాక్‌లో నేడు ‘తలా’ ఆఖరి మ్యాచ్.. ఐపీఎల్‌కు ధోనీ గుడ్‌బై చెప్పనున్నాడా..!

ఐపీఎల్ 2026లో భాగంగా సోమవారం చెన్నైలోని చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య కీలక మ్యాచ్ జరగనుంది. రెండు జట్లకూ ప్లే ఆఫ్స్ రేసులో ఈ మ్యాచ్ అత్యంత ప్రధానమైనప్పటికీ, అందరి దృష్టి మహేంద్ర సింగ్ ధోనీపైనే నిలిచింది. గాయం కారణంగా ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడని 44 ఏళ్ల ధోనీ.. ఈ మ్యాచ్ ద్వారా ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నాడనే ప్రచారం జోరందుకుంది. ఈ మ్యాచ్ టాస్ సమయంలో లేదా మ్యాచ్ ముగిసిన తర్వాత ధోనీ భవితవ్యంపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఐపీఎల్ 2026లో భాగంగా నేడు కీలక మ్యాచ్ జరగనుంది. చెన్నైలోని చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్




జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ మ్యాచ్‌లో గెలవడం ఇరు జట్లకూ కీలకం. అయితే ఈ మ్యాచ్ పట్ల ప్రస్తుతం క్రికెట్ అభిమానులకు ఆసక్తినె లకొంది. మ్యాచ్ ఫలితం సంగతి పక్కనపెడితే.. ఈ మ్యాచ్ మహేంద్ర సింగ్ ధోనీకి ఫేర్‌వెల్ మ్యాచ్ అనే ప్రచారం ఆ జట్టు అభిమానులను కలవరపెడుతోంది. ఈ మ్యాచులో ఆడి.. ధోనీ ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.ఐపీఎల్ 2026 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడతాడని అంతా భావించారు. కానీ తీరా సీజన్ ప్రారంభానికి ముందు సీఎస్కే యజమాన్యం బాంబు పేల్చింది. గాయం కారణంగా ఆరంభ మ్యాచులకు మహీ దూరం అవుతాడని ప్రకటించింది. అతడు క్రమంగా కోలుకుంటున్నాడని అప్‌డేట్స్ ఇస్తూ వచ్చింది. కానీ మహేంద్ర సింగ్ ధోనీ ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లో కూడా ఆడలేదు. సరికగా డ్రెస్సింగ్ రూమ్, డగౌట్‌లో కూడా కనిపించడం లేదు. దీంతో ఐపీఎల్‌కు మహీ రిటైర్మెంట్ ప్రకటించినట్లేనా అనే విశ్లేషణలు మొదలయ్యాయి.“నా చివరి టీ20 మ్యాచ్ చెన్నైలోనే ఆడాలని ఆశిస్తున్నా” అని ఐపీఎల్ 2021 సీజన్ సమయంలో మహేంద్ర సింగ్ ధోనీ వ్యాఖ్యానించాడు. 44 ఏళ్ల ధోనీ ప్రస్తుతం గాయాలతో సతమతం అవుతున్నాడు. దీంతో అతడు ఐపీఎల్‌కు గుడ్ బై చెప్పాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026లో సీఎస్కే ఇంకా రెండు మ్యాచులు ఆడాల్సి ఉంది. అందులో సోమవారం చెపాక్‌లో మ్యాచ్ కూడా ఉంది. ఆ తర్వాత ఈ సీజన్‌లో ఇక్కడ మ్యాచులు లేవు. దీంతో మహేంద్ర సింగ్ ధోనీ.. ఈ మ్యాచ్ బరిలోకి దిగి.. ఆటకు గుడ్‌బై చెప్పే స్తాడని తెలుస్తోంది.ఇక ఇదే విషయంపై ప్రముఖ కామెంటేటర్ హర్ష భోగ్లే చేసిన వ్యాఖ్యలు కూడా.. ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి. “సీఎస్కే, సన్ రైజర్స్ మ్యాచులో ఓ సర్ ప్రైజ్ చూసే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో చెపాక్‌లో ఇదే చివరి మ్యాచ్. అభిమానులను భోగ్లే వ్యాఖ్యానించారు.

మంగళవారం,
మే 19, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# పెద్ది ఏమైనా దేవుడి పేరా..? నా ఫేవరేట్ క్రికెటర్, రెజ్లర్, రన్నర్.. స్టన్నింగ్‌గా రాంచరణ్ పెద్ది ట్రైలర్




గ్లోబర్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ జూన్ 4న 2026 థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.ఇక్కడ ఏ కుర్రోడిని అడిగినా ఫేవరేట్ ప్లే ఆట మారుతుంది కానీ ఫేవరేట్ ప్లేయర్ (ఆటగాడు) మారడం లేదు.. అంటూ బొమన్ ఇరానీ చెబుతున్న డైలాగ్స్‌తో షురూ అయింది ట్రైలర్. పెద్ది ఈ ఏరియాలో ఏమైనా దేవుడి పేరా.. అంటే నా ఫేవరేట్ క్రికెటర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రెజ్లర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రన్నర్ పెద్ది సార్.. ఈ కుర్రాళ్లకు ఫేవరేట్ గుడిలో దేవుడు కాదు.. గ్రౌండ్‌లో దేవుడు. ఆటే నా పొగరు.. అంటూ రాంచరణ్ చెబుతున్న డైలాగ్స్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాయి.ఆ తర్వాత హీరోయిన్ జాన్వీకపూర్ ఎంట్రీ ఇవ్వడం.. ఆకాశంలో నుంచి చుక్కలు రాలిపడతా యంటారు కా కదా.. ఓ చుక్కమైనా విజయనగరంలో ఈ పూట రాలిపడినాదేంటి రా.. అంటూ స్నేహితుడిని అడుగుతూ కొత్త యాసలో సాగుతున్న రాంచరణ్ డైలాగ్స్ థియేటర్లలో అభిమానులు, మూవీ లవర్స్‌కు సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాయి. క్రికెట్, రిజ్లింగ్, రన్నింగ్.. ఇలా మల్టీ స్పోర్ట్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. నాకు ఆట గెలవడం కాదు.. బతకడం కావాలి.. అంటూ కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ పవర్ ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టేస్తున్నాడు.పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జగపతిబాబు, దివ్యేందు శర్మ నటిస్తున్నారు.

# 'పెద్ది'కి సెన్సార్ గ్రీన్ సిగ్నల్.. 3 గంటలకు పైగా రన్‌టైమ్, చరణ్ కెరీర్‌లో మరో భారీ ప్రయోగం!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా రస్టిక్ స్పోర్ట్స్ డ్రామా పెద్ది విడుదలకు సిద్ధమవుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై నిర్మాత వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదల దిశగా మరో అడుగు ముందుకు వేసింది. చిత్రానికి సెన్సార్ బోర్డు నుంచి అధికారిక క్లియరెన్స్ లభించినట్లు సమాచారం. దీంతో పాటు ఈ సినిమాకు సంబంధించిన రన్‌టైమ్, సెన్సార్ టాక్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.సాధారణంగా ప్రస్తుతం కమర్షియల్ చిత్రాలు రెండున్నర గంటల లోపే ఉండేలా దర్శకులు ప్లాన్ చేస్తున్నారు. అయితే 'పెద్ది' విషయంలో దర్శకుడు బుచ్చిబాబు కథపై పూర్తి నమ్మకంతో భారీ నిడివిని ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం దాదాపు 3 గంటల 9 నిమిషాల (189 నిమిషాలు) రన్‌టైమ్‌తో సెన్సార్ పూర్తి చేసుకుందని సమాచారం. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కెరీర్‌లో ఇంతటి సుదీర్ఘ నిడివితో వస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. సినిమాలోని భావోద్వేగాలు, యాక్షన్ ఎలిమెంట్స్, కథలోని తీవ్రత ప్రేక్షకులను మొత్తం ప్రయాణంలో కట్టిపడేస్తాయని చిత్ర బృందం ధీమాగా ఉంది. ఎక్కడా కథ నెమ్మదించకుండా స్క్రీన్‌ప్లేను బుచ్చిబాబు ప్రత్యేకంగా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది.ఈ చిత్రం 1980ల కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే జీవన విధానం, క్రీడా సంస్కృతి, మనుషుల మధ్య ఉన్న భావోద్వేగాలు, పంతాలు, పట్టింపులను కథలో ప్రధానాంశాలుగా తీసుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో రామ్ చరణ్ పూర్తిగా కొత్త రస్టిక్ లుక్‌లో కనిపించనున్నారు. పాత్ర కోసం ఆయన తన శరీరాకృతిని కూడా ప్రత్యేకంగా మార్చుకున్నట్లు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు స్పష్టం చేశాయి. ఈ లుక్‌కు అభిమానుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సెన్సార్ బృందం నుంచి కూడా సినిమాకు మంచి స్పందన వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ నటన, బుచ్చిబాబు మేకింగ్, సినిమాలోని ఎమోషనల్ కంటెంట్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయని టాక్ వినిపిస్తోంది.

# వాళ్లిద్దరు ఎప్పుడూ కలుసుకోలేదు... శ్రీలీల-తిలక్ వర్మ డేటింగ్ రూమర్స్‌పై స్పందించిన తల్లి




స్టార్ హీరోయిన్ శ్రీలీల, టీమిండియా యంగ్ క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నారంటూ వస్తున్న వార్తలపై ఆమె తల్లి డాక్టర్ స్వర్ణలత ఫుల్ క్లారిటీ ఇచ్చారు. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని, అవన్నీ కేవలం నిరాధారమైన ఊహాగానాలేనని కొట్టిపారేశారు. శ్రీలీల, తిలక్ వర్మ ఇప్పటివరకు ఒకరినొకరు కలుసుకోలేదని, కనీసం మాట్లాడుకోలేదని స్పష్టం చేశారు. తిరుమల దర్శనం, ఐపీఎల్ మ్యాచ్‌లకు హాజరవ్వడం వంటివి యాదృచ్ఛికంగా జరిగినవేనని తెలిపారు. ప్రస్తుతం శ్రీలీల ఉన్నత చదువుల కోసం సినిమాలకు తాత్కాలికంగా విరామం ఇచ్చిందని, ధనుష్ సినిమా మినహా మిగతా సమయాన్ని చదువుకే కేటాయిస్తోందని తెలుస్తోంది.చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్లపై ప్రేమ, డేటింగ్ పుకార్లు రావడం సర్వసాధారణం. ముఖ్యంగా కెరీర్ పీక్‌లో ఉన్న ముద్దుగుమ్మల వ్యక్తిగత జీవితాలపై సోషల్ మీడియాలో నిరంతరం ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంటుంది. ప్రస్తుతం టాలీవుడ్ సెన్సేషన్, మోస్ట్ వాంటెడ్ బ్యూటీ శ్రీలీల విషయంలోనూ ఇదే జరుగుతోంది. గత కొన్ని రోజులుగా ఈ అమ్మడి లవ్ లైఫ్ గురించిన వార్తలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి. కొంతకాలంగా బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక ఆర్యన్‌తో ఈ అమ్మడు డేటింగ్‌లో ఉందంటూ పుకార్లు షికారు చేయగా.. తాజాగా టీమిండియా క్రికెటర్ తిలక్ వర్మ తో శ్రీలీల చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతోందంటూ ప్రచారం ఊపందుకుంది. శ్రీలీల, తిలక్ వర్మ గత ఏడాది కాలంగా పీకల్లోతు ప్రేమలో మునిగితేలుతున్నారని, త్వరలోనే పెళ్లి పీటలు కూడా ఎక్కబోతున్నారంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు రకరకాల కథలు అల్లేస్తున్నారు. వీరు లవ్‌లో ఉన్నారనడానికి కొన్ని యాదృచ్ఛిక సంఘటనలను లింక్ చేస్తూ ప్రచారం చేస్తున్నారు.గతేడాది డిసెంబర్‌లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీలీల తన తల్లితో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకోగా, అదే సమయంలో యాదృచ్ఛికంగా తిలక్ వర్మ కూడా తన కుటుంబంతో కలిసి అక్కడే ఉన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో శ్రీలీల తల్లి డాక్టర్ స్వర్ణలత ముంబై ఇండియన్స్ ప్లేయర్స్ ఫ్యామిలీతో కలిసి ఉన్న ఓ ఫోటో వైరల్ కావడం, అలాగే వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లకు శ్రీలీల హాజరవడం చర్చకు దారితీసింది. పైగా శ్రీలీల టీమ్‌కు చెందిన ఒక వ్యక్తి 'తిలక్' అని రాసి ఉన్న జెర్సీ ధరించడం నెటిజన్ల కంటికి చిక్కింది. వీటన్నింటికీ తోడు టీం ఇండియా స్టార్ క్రికెటర్ సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ కలిసి ఉన్న ఒక వీడియోలో.. హోటల్ లాబీలో నడుచుకుంటూ వెళ్తున్న తిలక్‌ను సరదాగా ఆటపట్టించారు.

# పవన్ కల్యాణ్ నాయకత్వంపై అడివి శేష్ ప్రశంసలు.. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే నాయకుడంటూ కామెంట్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాజకీయ ప్రస్థానం, పరిపాలన శైలి ప్రస్తుతం రాజకీయ వర్గాలతో పాటు సామాన్య ప్రజల్లో కూడా చర్చనీయాంశంగా మారుతోంది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలపై ఆయన చూపుతున్న చొరవ, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్ నటుడు అడివి శేష్ తాజాగా పవన్ కల్యాణ్ నాయకత్వ లక్షణాలపై ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, ఒక నిజమైన ప్రజా నాయకుడికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే గుణమని, ఆ లక్షణం పవన్ కల్యాణ్‌లో స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు .సమాజంలో మార్పు కోసం నిరంతరం కృషి చేసే వ్యక్తిత్వం పవన్ కల్యాణ్ గారిది. ప్రజలు ఎదుర్కొనే సమస్యల పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత, చొరవ ప్రత్యేకమైనవి అని అడివి శేష్ వ్యాఖ్యానించారు. అలాగే సాధారణంగా ప్రతి నాయకుడిలో కనిపించని ఒక ప్రత్యేకత పవన్ కల్యాణ్‌లో ఉందని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి స్పందించే స్వభావం ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేసిందని చెప్పారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతల్లో తన నాయకత్వాన్ని నిరూపించుకుంటూ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమని కొనియాడారు.ఇక సినీ రంగంలో అడివి శేష్ కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన నటించిన డెకాయిట్ చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది. థియేటర్లలో విజయవంతమైన ఈ సినిమా ప్రస్తుతం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో కూడా మంచి ఆదరణ దక్కించుకుంటోంది. ఒకవైపు సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూనే, మరోవైపు సామాజిక అంశాలపై స్పందిస్తూ తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్న అడివి శేష్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# బాలయ్య కొరటాల మూవీకి క్రేజీ అప్‌డేట్.. అల్ట్రా స్టైలిష్ లుక్‌లో నటసింహం, ఫ్లాష్‌బ్యాక్‌లో భారీ సర్‌ప్రైజ్!



టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్న కాంబినేషన్లలో ఒకటిగా మారిన నటసింహం నందమూరి బాలకృష్ణ -- దర్శకుడు కొరటాల శివ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్లు ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ క్రేజీ కాంబినేషన్‌లో తెరకెకబోయే సినిమా కోసం బాలయ్య సరికొత్త మేకోవర్‌లో కనిపించనున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రంలోని సెకండ్ హాఫ్‌లో వచ్చే కీలక ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ కోసం బాలకృష్ణ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించనున్నారట. ముఖ్యంగా ఈ పాత్ర కోసం ఆయన హెయిర్ స్టైల్‌లో ప్రత్యేక మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హాకిమ్ ప్రత్యేకంగా బాలయ్య కోసం కొత్త హెయిర్ డిజైన్ రూపొందిస్తున్నట్లు సమాచారం.కేవలం హెయిర్ స్టైల్ మాత్రమే కాదు, బాలకృష్ణ డ్రెస్సింగ్ స్టైల్‌లో కూడా మార్పులు చేయనున్నారని టాలీవుడ్ వర్గాలు చెబుతు న్నాయి. ఇప్పటివరకు అభిమానులు చూడని విధంగా అల్ట్రా స్టైలిష్ మాస్ లుక్‌లో నట సింహం కనిపించబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ చిత్రం షూటింగ్ విషయానికి వస్తే, ఆగస్టు నెలలో సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదటి షెడ్యూల్‌ను భారీ యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రారంభించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. యాక్షన్‌తో పాటు భావోద్వేగాలకు కూడా ఈ సినిమాలో సమాన ప్రాధాన్యం ఉండ బోతుందని తెలుస్తోంది.ముఖ్యంగా ఈ చిత్రంలో ఫ్యామిలీ ఎమోషన్స్ కీలకంగా ఉండనున్నాయని, కొరటాల శివ తన స్టైల్‌కు తగ్గట్టుగానే బలమైన సందేశంతో కూడిన కథను సిద్ధం చేశారని టాక్ వినిపిస్తోంది. దేవర తర్వాత కొరటాల తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో కథ విషయంలో ఆయన చాలా సమయం తీసుకుని కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక నిర్మాణ బాధ్యతలను నిర్మాతలు సుధాకర్ చెరుకూరి, సుధాకర్ మిక్కిలినేని సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. బాలయ్య ఇప్పటికే వరుస విజయాలతో ఫుల్ ఫామ్‌లో ఉండగా, కొరటాల శివతో మొదటిసారి జతకట్టడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. మాస్ ఎలిమెంట్స్, ఎమోషన్స్, స్టైలిష్ ప్రెజెంటేషన్ కలిస్తే ఈ సినిమా మరో భారీ హిట్‌గా నిలుస్తుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.


# శ్రీలీల తిలక్ వర్మ డేటింగ్ వార్తలపై క్లారిటీ.. "అవన్నీ పుకార్లే" అంటూ తల్లి స్వర్ణలత కామెంట్



నటి శ్రీలీల, క్రికెటర్ తిలక్ వర్మ డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతున్న విషయం తెలిసిందే. ఈ వార్తలు ఇటీవల మరింత వేగంగా వ్యాప్తి చెందడంతో ఈ అంశంపై శ్రీలీల తల్లి స్వర్ణలత స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చారు. ప్రచారంలో ఉన్న కథనాలను ఆమె పూర్తిగా ఖండిస్తూ, వాటిలో ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. స్వర్ణలత మాట్లాడుతూ, ఇలాంటి కథనాలు ఎలా పుట్టుకొస్తాయో అర్థం కావడం లేదని అన్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో అణువంత కూడా వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం శ్రీలీల తన సినీ కెరీర్‌తో పాటు చదువులపైనా సమానంగా దృష్టి పెడుతోందని వెల్లడించారు.

ఆమె చెప్పిన వివరాల ప్రకారం, సినిమా షూటింగ్‌లతో బిజీగా ఉన్నప్పటికీ సమయం దొరికినప్పుడల్లా శ్రీలీల తన వైద్య విద్యకు సంబంధించిన చదువులపై దృష్టి పెడుతోందని చెప్పారు. ముఖ్యంగా నీట్–పీజీ పరీక్ష కోసం ప్రత్యేకంగా సన్నద్ధమవుతోందని తెలిపారు. వ్యక్తిగత విషయాల గురించి ఆలోచించే దశ ఇంకా రాలేదని, దానికి మరో ఐదు నుంచి ఆరు సంవత్సరాల సమయం ఉందని వ్యాఖ్యానించారు. ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన కొన్ని సంఘటనల గురించీ ఆమె వివరణ ఇచ్చారు. 2025 డిసెంబర్‌లో శ్రీలీల, తిలక్ వర్మ కలిసి తిరుమల దర్శనం చేసుకున్నారని, అలాగే వాంఖడే స్టేడియంలో జరిగిన టీ20 మ్యాచ్‌లో శ్రీలీల కనిపించడం వంటి అంశాలను ఆధారంగా తీసుకుని ఊహాగానాలు సృష్టించారని పేర్కొన్నారు. అయితే ఇవన్నీ యాదృచ్ఛిక సంఘటనలేనని, వాటికి ఇతర అర్థాలు వెతకవద్దని సూచించారు.ఇదే తరహాలో గతంలో కూడా శ్రీలీల వ్యక్తిగత జీవితంపై పలు కథనాలు వచ్చిన విషయాన్ని స్వర్ణలత గుర్తుచేశారు. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్‌తో రిలేషన్‌లో ఉన్నారన్న వార్తలను కూడా అప్పట్లో ఖండించినట్లు చెప్పారు. ఆ సందర్భాన్ని వివరిస్తూ, కార్తిక్ ఆర్యన్ తల్లి మరియు తాను ఇద్దరూ గైనకాలజిస్టులమని, వృత్తిపరమైన పరిచయం మాత్రమే ఉందని తెలిపారు. ఆ పరిచయాన్ని తప్పుగా అర్థం చేసుకుని మీడియాలో అనవసరమైన రిలేషన్‌షిప్ కథనాలు సృష్టించారని పేర్కొన్నారు. ఇటీవల సినీ సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై ఆధారాలు లేకుండానే సోషల్ మీడియాలో ప్రచారం అభిప్రాయపడుతున్నారు.


# 'సావిత్రి' ఆటనే మార్చేస్తుందట.. ది రెడ్ బ్యాగ్ టీంలో జాయిన్ అయిన రాశీ




రవికుమార్ సీరపు దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'ది రెడ్ బ్యాగ్' హర్యానా యాక్టర్ కబీర్ దుహన్ సింగ్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీలో పాపులర్ నటి రాశీ కీలక పాత్రలో నటిస్తుంది. ఈ విషయాన్ని షేర్ చేస్తూ మేకర్స్ షేర్ చేసిన కొత్త అప్‌డేట్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. రాశీ టీంలో జాయిన్ అయినట్టు తెలియజేస్తూ.. కొన్ని పాత్రలు కేవలం కథకు సపోర్ట్‌గా నిలుస్తాయి. కానీ సావిత్రి మాత్రం మొత్తం ఆటనే మార్చేస్తుంది.. అంటూ నయా అప్‌డేట్ షేర్ చేశారు మేకర్స్.

సావిత్రి పాత్ర సినిమాకు బ్యాక్ బోన్‌గా ఉండబోతున్నట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది. రాధ్య, స్నేహా సింగ్, ఆకాంక్ష ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. ఈషాన్ శంకర్, అవినాష్ బాదల్, భార్గవి ఈ మూవీలో ప్రసాద్ బెహరా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ది రెడ్ బ్యాగ్ మూవీ ప్రీ లుక్‌లో నలుగురు అమ్మాయిలతో రిలీజ్ చేసిన పోస్టర్‌తో బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో సాగే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చారు. మరో పోస్టర్‌లో చేతినిండా రక్తం, ఆ బ్యాగును పట్టుకున్న తీరు, అక్కడే ఉన్న కత్తులు, తుపాకులు, రక్తపుమయంగా మారిన ఏరియా ఇలా ప్రతీ ఒక్కటి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి.

# శివకార్తికేయన్, కమల్ హాసన్ సినిమా షురూ.. హైప్ పెంచుతోన్న లుక్




తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న కోలీవుడ్ స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు శివ కార్తికేయన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ అదిరిపోయే న్యూస్‌తో అభిమానుల ముందుకొచ్చాడు. ఈ సారి ఏకంగా ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. శివకార్తికేయన్ నటిస్తోన్న తాజా చిత్రం శివకుమార్ మురుగేశన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం లార్డ్‌మురుగన్ మైథాలజీ బ్యాక్ డ్రాప్ కథ స్ఫూర్తిగా రానుంది. నుదుట పసుపు బొట్టు, మధ్యలో కుంకుమ తిలకం, మెడలో రుద్రాక్ష, బంతిపూల దండతో కనిపిస్తున్న శివకార్తికేయన్ ఓ చేతిలో కాగడా, మరో చేతిలో గంటను పట్టుకున్న లుక్స్ ఇప్పటికే సినిమాపై హైప్ పెంచుతున్నాయి. ఈ మూవీ షూటింగ్ నేడు మొదలైంది.ప్రస్తుతం చెన్నైలో ఈ మూవీ మొదటి షెడ్యూల్ కొనసాగుతుంది. దీని తర్వాత శివకార్తికేయన్ టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం పలు లొకేషన్లకు వెళ్లనుంది. ఈ చిత్రంలో భాగ్య శ్రీ బోర్సే ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలా శరవణన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ అందిస్తున్నాడు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567